ప్రజా దీవెన
www.prajadeevena.com
సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...
నల్లగొండ | సంపుటి : 11 | సంచిక : 363 | బుధవారం | 4 నవంబర్ 2026 | పేజీలు : 04 వెల ₹ 5

"క్షమించడం వల్ల గానీ, క్షమాపణ కోరడం వల్ల గానీ ఎవరి సామాజి క హోదా ఏమీ తగ్గిపోదు. గతం లో తలెత్తిన సంఘర్షణను పరి ష్కరించి, దాని స్థానంలో సామ రస్యాన్ని నెలకొల్పే బాధ్యతను మీరు తీసుకుంటున్నారు." మీరు ఎందుకు కలత చెందుతు న్నారో ఒక్కసారి గుర్తు తెచ్చు కోండి - ఇవన్నీ చిన్న చిన్న విష యాలే కదా! అంతా సర్దుకుం టుందని నమ్మండి.ఇలాంటి విషయాలు వస్తూ, పోతూ ఉం డటాన్ని గమనించి, అంతా స హ్యంగానే జరుగుతుందని గ్రహిం చినప్పుడు, "దీనివల్ల నేను కల త చెందను. నేను వీటికంటే గొ ప్పవాడిని" అని మీరు అనగ లరు.నేను వీటికంటే గొప్పవాడి ని' అనే ఒక్క ఆలోచన చాలు, మీ అంతరాత్మను ఉన్నత స్థితికి తీసుకువెళ్లడానికి.

- గురుదేవ్ శ్రీ శ్రీ రవి శంకర్ జీ





మహారాష్ట్రతో మంతనాలు నిరంతరం

మహారాష్ట్రతో నిరంతర చర్చలు జరపాలి
ముంపు భూములకు పరిహారం ఇద్దాం
ఇందుకోసం జాయింట్ అకౌంట్ పెడదాం
152 మీటర్ల ఎత్తుకే ప్రాధాన్యమివ్వాలి
ముంపు తగ్గించేందుకు అధికారులు మరింత కృషిచేయాలి
నీటిపారుదల శాఖాధికారుల సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం



ప్రజా దీవెన, హైదరాబాద్ : తుమ్మిడి హెట్టి బ్యారేజీ నిర్మాణానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యమిస్తున్నందున దీనిపై మహారాష్ట్ర ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరపాలని రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టు నిర్మాణం తో తరాలుగా అభివృద్ధికి నోచుకోని ఆదివాసీ తండాలకు సాగునీరు, తాగు నీరు వస్తోందనే అంశాన్ని విస్మరించరాదని ఆయన చెప్పారు. తుమ్మిడి హెట్టి నిర్మాణం 152 మీటర్ల ఎత్తులో నిర్మిస్తే

మిగతా 2 లో

నినాదాలకి పరిమితమైన పేదరిక నిర్మూలన

గతంలో నినాదాలకే పరిమితమైన పేదరిక నిర్మూలన

ప్రస్తుతం ప్రజల జీవితాల్లో వాస్తవ మార్పులు

పుణె అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో ప్రధాని మోడీ

హింజవాడి నుంచి 23 కిలోమీటర్ల మెట్రో లైన్

4 లో

గత 10,12 ఏళ్లలో భారతదేశంలో దాదాపు 50 కోట్లమంది ప్రజలు తీవ్ర పేదరికాన్ని అధిగమించారని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వెల్లడించారు. పేదరిక నిర్మూలనలో క్షేత్రస్థాయిలో గణనీయమైన పురోగతి సాధిస్తోందని పేర్కొన్నారు. గతంలో పేదరిక నిర్మూలన కేవలం నినాదాలకే పరిమితమైం దని, ప్రస్తుతం ప్రజల జీవితాల్లో వాస్తవ మార్పులు చోటుచేసుకుంటున్నాయని అన్నారు.

నిరసనల పేరుతో నిరంతరం ఆప్రాంతాన్ని ఆక్రమించలేరు

ఢిల్లీలో గత నెల ఆందోళనలపై సుప్రీం కోర్టు అభ్యంతరం

04



అంధకారానికి చరమగీతం

ట్రై కార్పొరేషన్లలో రూ.1720.83 కోట్లతో ఎల్ఈడీ వీధి దీపాల ఏర్పాటుకు గ్రీన్‌సిగ్నల్

పదేళ్ల పాటు నిర్వహణ బాధ్యతలు.. బీఈసీ-విన్సీ గ్లోబల్ సంస్థకు అప్పగింత

ఉత్తర్వులు జారీ చేసిన పురపాలక శాఖ.. ఒక్కో లైట్‌కు నెలకు రూ.153.60

02

ఇక్కడ ఇక ఎగిరేది కమలం జెండాయే



సర్ వద్దంటే వీపులు సాఫే!

ఓటర్ల జాబితాలో ఇప్పటికీ ఇందిర, పీవీల పేర్లు

చనిపోయిన వారి పేర్లు తొలగించాలా వద్దా?

ఇటలీ సంతతి వారు ప్రధాని పదవి కోసం తాపత్రయ పడుతున్నారు

నిర్మల్లో బీజేపీ పాదయాత్రలో నిప్పులు చెరిగిన కేంద్ర మంత్రి బండి సంజయ్

ఎన్నికల సంఘం పారదర్శకంగా చేపడుతున్న ఓటర్ల సవరణ ప్రక్రియ (సర్) వద్దని అడ్డుకునే వారి వీపంతా సాఫ్ చేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపు నిచ్చారు. దశాబ్దాల కిందట చనిపోయిన మాజీ ప్రధానమం త్రులు ఇందిరగాంధీ, దీని నర్సింహారావు పేర్లు ఇప్పటికి ఓటర్ల జాబితాలో పేర్లు ఉన్నాయని, చనిపోయిన వారి పేర్లను తొల గెంచవంటే కాంగ్రెస్ నేతలు అడ్డుకోవడం విడ్డూరంగా ఉం దని బండి సంజయ్ ధ్వజమెత్తారు. సర్ ప్రక్రియకు మద్దతుగా నిర్మల్ జిల్లా కేంద్రంలో మంగళవారం చేపట్టిన మహాపాద యాత్ర శాంతినగర్ నుండి వివేకనంద చౌక్ రెండు కిలోమీటర్ల పొడవున సాగింది.

03



ఆంధ్రాలో కూటమి అదరహో

12 కార్పొరేషన్లు, 83 మునిసిపాలిటీలు కూటమికే!

ఆదోని, నెల్లిమర్లలో జనసేన, టీడీపీ రెబల్స్ గెలుపు

పోటీ చేసిన అన్ని స్థానాల్లోనూ 'గ్లాసు' గలగల

3 లక్షల రికార్డు మెజార్టీతో విశాఖ పీఠంపై శ్రావణి

విజయవాడలో ఆధిక్యంలో వంగవీటి రాధా

03

ఏసీబీ వలలో జిహెచ్ఎంసి తిమింగలం



అక్రమాస్తుల కేసులో పేదరిక నిర్మూలన సంస్థ ఏడీ యాదగిరిరావు అరెస్టు

హైదరాబాద్ సహా 10 చోట్ల ఏసీబీ సోదాలు..

4.75 కోట్ల ఆస్తుల గుర్తింపు

ఉప్పల్, సూర్యాపేటల్లో ఇళ్లు, వాణిజ్య భవనాలు..

73 లక్షల విలువైన కార్లు

రూ. 36 లక్షల విలువైన ఎలక్ట్రానిక్, గృహోపకరణాలు

2



సర్కారుపై సమరమే!

కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి నీళ్లెత్తిపోయకుంటే ఉమ్మడి నిజామాబాద్ జిల్లా రైతులను కూడగట్టి కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరుబాట పడుతామని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి హెచ్చరించారు.

3

- రేవంత్ చేతగానితనం వల్లే రాష్ట్రంలో కరువు
- రోజుకు రెండు టీఎంసీలు వృథాగా పోతుంటే
- ఎత్తిపోయకుండా తమ్మిడిహట్టి అని రాగమేంది?
- మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ధ్వజం
- ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బీఆర్ఎస్ నేతలతో
- కలిసి మేడిగడ్డ వద్ద గోదావరి జలాల పరిశీలన
- బరాజ్ వద్దకు వెళ్లకుండా అడ్డుకున్న పోలీసులు
- మెయిన్ గేట్ వద్ద బీఆర్ఎస్ బృందం నిరసన

నామినేషన్‌ల గడువు వరకు ఎమ్మెల్సీ ఓటునమోదు

నామినేషన్ల చివరి తేదీ వరకు ఓటు నమోదుకు అవకాశం

25న పట్టభద్రుల ముసాయిదా ఓటరు జాబితా

నామినేషన్ల వరకు ఓటు నమోదుకు అవకాశం: సీఈఓ

ప్రజా దీవెన, హైదరాబాద్ : షెడ్యూల్ ప్రకారం పట్టభద్రుల ముసాయిదా ఓటరు జాబితాను ఈనెల 25న వెలువరిస్తామని, ఆరోజు నుంచి డిసెంబర్ 10 వరకు అభ్యంతరాలను స్వీకరిస్తామని ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్‌రెడ్డి తెలిపారు. అయితే ఓటు హక్కు నమోదు దరఖాస్తు సమర్పణకు మాత్రం ఈనెల 6 వరకు కాకుండా ఎమ్మెల్సీ అభ్యర్థుల నామినేషన్ల దాఖలు చివరి తేదీ వరకు అవకాశం కల్పిస్తున్నట్లు మంగళవారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రెండు రోజులుగా ఓటరు నమోదుకు సంబంధించి.. సీఈఓ అధికారిక పోర్టల్ మొరాయించడంతో పట్టభద్రులు ఇబ్బంది పడాల్సివస్తోందని, ఆన్‌లైన్ ప్రక్రియ నిలిచిపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. త్వరలోనే సమస్యలను పరిష్కరించి సేవలన్నీ పునరుద్ధరిస్తామన్నారు.

ఏసీబీ వలలో జిహెచ్ఎంసి తిమింగలం

అక్రమాస్తుల కేసులో పేదరిక నిర్మూలన సంస్థ ఏడీ యాదగిరిరావు అరెస్టు

ప్రజా దీవెన, హైదరాబాద్ : ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ)లో మెప్మా అదనపు డైరెక్టర్ నల్లగుంట్ల యాదగిరిరావును ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. హైదరాబాద్‌తోపాటు రాష్ట్రంలోని పది ప్రాంతాల్లో మంగళవారం ఉదయం నుంచి యాదగిరిరావు, ఆయన కుటుంబ సభ్యులు, బంధువులు, బినామీల ఇళ్లలో ఏకకాలంలో తనిఖీలు చేపట్టారు. తమ సోదాల్లో లభించిన పత్రాల ఆధారంగా యాదగిరి రావుకు ప్రభుత్వ లెక్కల ప్రకారం రూ. 4.75 కోట్ల విలువైన చిర, స్థిరాస్తులు ఉన్నట్లు గుర్తించామని ఏసీబీ అధికారులు చెప్పారు. బహిరంగ మార్కెట్‌లో వీటి విలువ మరింత ఎక్కువగా ఉంటుందన్నారు. హైదరాబాద్, నల్లగొండ, సూర్యాపేటల్లో రూ. 58.63 లక్షల విలువైన 12 ఓపెన్ ప్లాట్లు ఉన్నాయి. హైదరాబాద్, ఉప్పల్‌లలో రూ. 31.36 లక్షల విలువైన ఇళ్ల స్థలాలు, ఉప్పల్‌లోని హైకోర్టు కాలనీలో రూ. 2.75 కోట్ల విలువైన జీ–ప్లస్ 3తోపాటు పెంట్ హౌస్, రూ. 1.06 లక్షల విలువైన వాణిజ్య దుకాణం, హబ్సీగూడ, పెద్ద అంబర్‌పేటల్లో 400 గజాల విస్తీర్ణంలో రెండు ఓపెన్ ప్లాట్లు, పార్కింగ్ స్థలం, మేడిపల్లిలో 3,006 చదరపు గజాల ఓపెన్ ప్లాట్, గాంధీ నగర్‌లో 633 గజాల స్థలం, సూర్యాపేటలోని మామిళ్లగడ్డలో రూ. 4.75 లక్షల విలువ గల ఇల్లుతోపాటు 580 గజాల స్థలం గుర్తించారు. ఉప్పల్– హైకోర్టు కాలనీలోని ఇంట్లో 1,792 గ్రాముల బంగారు ఆభరణాలు, 3 కిలోల వెండి వస్తువులు, రూ. 73 లక్షల విలువైన 2 (రూ. 50 లక్షల విలువ గల టయోటా ఫార్చ్యూనర్, రూ. 21లక్షల మహీంద్రా థార్) కార్లు, రూ. 2.80 లక్షల విలువ గల 3 ద్విచక్ర వాహనాలు, రూ. 29.08 లక్షల విలువైన గృహోపకరణాలు, రూ. 7,01,171 విలువ గల ఎలక్ట్రానిక్ పరికరాలను గుర్తించారు. వీటితోపాటు బ్యాంకు ఖాతాల్లో రూ. 32.30 లక్షల నగదు నిల్వలు ఉన్నాయని ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్ తెలిపారు. వీటి విలువ రూ. 4.75 కోట్లు ఉంటుందని ఆయన అన్నారు. ఓ రబ్బరు, మరో ట్రాన్స్‌మిషన్ కంపెనీల్లో యాదగిరిరావు కుమారుడి పెట్టుబడులపై లోతుగా దర్యాప్తు జరిపి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అరెస్టయిన యాదగిరి రావును ఏసీబీ కోర్టులో హాజరు పరిచినట్లు ఆనంద్ కుమార్ వివరించారు.

రైళ్లకు తీవ్ర అంతరాయం

గంటల తరబడి నిలిచిన 20కి పైగా రైళ్లు

తెలంగాణలో 5 గంటలు నిలిచిన కృష్ణా ఎక్స్‌ప్రెస్

వేజెండ్లలో 6 గంటలు ఆగిన డబుల్ డెక్కర్

ప్రయాణికుల తీవ్ర ఇక్కట్లు

ప్రజా దీవెన, కేసముద్రం : మురసు తుఫాను ప్రభావంతో రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ప్రధానంగా నెల్లూరు జిల్లా గూడూరులో పలు రైళ్ల రాకపోకలకు తీవ్రఅంతరాయం ఏర్పడింది. విజయవాడ నుంచి గూడూరు మీదుగా చెన్నై, తిరుపతి మార్గాలకు, అటునుంచి విజయవాడకు వెళ్లే పలు రైళ్లను రైల్వే అధికారులు రద్దు చేశారు. సుమారు 20కి పైగా రైళ్లు రాకపోకలు నిలిచిపోయాయి. విశాఖపట్నం నుంచి తిరుపతి వెళ్తున్న 22707 నంబరు గల డబుల్ డెక్కర్ రైలును గుంటూరు జిల్లా వేజండ్ల రైల్వేస్టేషన్‌లో నిలిపివేశారు. మంగళవారం ఉదయం 6 గంటల సమయంలో స్టేషన్‌కు చేరుకున్న రైలు మధ్యాహ్నం 12 గంటల వరకు అక్కడే నిలిచిపోయింది.

తెలంగాణలో.. మురసు తుఫాను కారణంగా మంగళవారం తెలంగాణలోని మహబూబాబాద్ జిల్లా కేసముద్రం రైల్వేస్టేషన్‌లో ఆదిలాబాద్–తిరుపతి కృష్ణా ఎక్స్‌ప్రెస్ సుమారు రెండు గంటలపాటు నిలిచిపోయింది. షెడ్యూల్ ప్రకారం ఉదయం 9.25 గంటలకు రైలు రావాల్సి ఉండగా, గంట ఆలస్యంగా 10.20 గంటల ప్రాంతంలో రైల్వేస్టేషన్‌కు చేరింది. రెండుగంటల అనంతరం కదిలి మహబూబాబాద్ రైల్వేస్టేషన్‌కు చేరింది. అక్కడ మూడు గంటల పాటు నిలిచి సాయంత్రం 4 గంటల ప్రాంతంలో బయలుదేరింది. రైలు ఆలస్యంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. ఇదిలా ఉండగా తిరుపతి నుంచి అదిలాబాద్‌కు వెళ్లే కృష్ణా ఎక్స్‌ప్రెస్ సాయంత్రం 4.15 గంటలకు కేసముద్రానికి రావాల్సి ఉండగా, 8 గంటలకుపైగా ఆలస్యమవుతుందని రైల్వే యాప్‌లలో చూపింది. ఆ తర్వాత ఈ రైలును తుఫాను కారణంగా ఏపీలోని రేణిగుంట జంక్షన్, చర్లపల్లి మీదుగా దారి మళ్లించారు. సికింద్రాబాద్ నుంచి తిరుపతి వెళ్లే పద్మావతి రైలు ఒంగోలులో రాత్రి 2 గంటలకు రైట్‌టైం ఉండగా 16 గంటల ఆలస్యంతో సాయంత్రం 6 గంటల ప్రాంతంలో అక్కడికి చేరింది.

కేంద్ర పథకాల నిధులను సమర్థంగా వినియోగించాలి

కేంద్రానికి రాసిన లేఖలపై సమీక్షించాలి: భట్టి

ప్రజా దీవెన, హైదరాబాద్ : రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ పథకాలు(సీఎస్ఎస్), కార్యక్రమాల అమలుపై మరింత దృష్టి సారించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. కేంద్రం నుంచి వచ్చే నిధులను సమర్థంగా వినియోగించి, ఆశించిన ఫలితాలు సాధించాలని సూచించారు. వివిధ శాఖల ముఖ్యకార్యదర్శులు, విభాగాధిపతులతో మంగళవారం సచివాలయంలో ఆయన సమీక్షా సమావేశంలో మాట్లాడారు. కేంద్ర ప్రాయోజిత పథకాల కింద రాష్ట్రానికి రావాల్సిన నిధులను పెంచేలా చర్యలు తీసుకోవాలని భట్టి సూచించారు. ఈ పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం కూడా 40 శాతం నిధులు సమకూరుస్తున్నందున... నిధుల వినియోగంతో పాటు వాటి ద్వారా సాధించే ఫలితాలను కూడా నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. రాష్ట్రానికి, ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూర్చే పథకాలకు ప్రాధాన్యమివ్వాలని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం కేంద్ర మంత్రులకు రాసిన లేఖలపై కూడా నిరంతరం సమీక్షిస్తూ, పురోగతిని తెలుసుకోవాలన్నారు. కేంద్రం అమలు చేస్తోన్న 'మూలధన పెట్టుబడుల ప్రత్యేక సహాయం' వంటి కార్యక్రమాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. సాగునీరు, పట్టణాభివృద్ధి, రవాణా, వ్యవసాయం, ఆరోగ్య శాఖలు కేంద్ర పథకాలను సమర్థంగా అమలు చేయాలన్నారు.

మహారాష్ట్రతో మంతనాలు నిరంతరం



మొదటి పేజీ తరువాయి

తెలంగాణ, మహారాష్ట్ర ముంపు ప్రాంతాలను అంచనావేసి పక్కా నివేదికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టు నిర్మాణం తో మహారాష్ట్రలో జరిగే ముంపు భూములకు ప్రభుత్వం పరిహారం చెల్లించనుందని రేవంత్ రెడ్డి చెప్పారు. ముంపు తగ్గించే మార్గాలను అన్వేషించాలని అధికారులకు సూచించారు. ప్రధానంగా ముంపునకు సంబంధించిన పూర్తి వివరాలతో అధికా రులు సిద్ధంగా ఉండాలని సీఎం ఆదేశించారు. మంగళవారం జూబ్లీ హిల్స్ లోని తన నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి తుమ్మిడి పెట్టి పై అధి కారులతో సమీక్ష నిర్వహించారు. భవిష్యత్ లో మహారాష్ట్రతో జరిపే సంప్రదింపులు, నిపుణుల కమిటీల నివేదికలను ఈ సమావేశంలో పరిశీలించారు. సమావేశంలో ముంపునకు సంబంధించిన వివరా లను అధికారులు సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు.

ముంపు తగ్గించే ప్రణాళికల పరిశీలన

గ్గించేందుకు అవసరమైన ప్రణాళికలను అధికారులు సీఎం దృష్టికి మహారాష్ట్రలోని చప్రా వన్యప్రాణి అభయారణ్యానికి ముంపు తీసుకు వచ్చారు. అలాగే 2007 లో ప్రాణహిత చేవెళ్ళ ప్రాజెక్టు రూపకల్పన, 2016లో పునర్ వ్యవస్థీకరణ, గతంలో మహారాష్ట్ర తో జరిగిన ఒప్పందాలు, చర్చలు, గతంలో మహారాష్ట్ర ఇచ్చిన హామీలతో పాటు అనేక అంశాలపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. తుమ్మిడి హెట్టి దగ్గర 160 టీఎంసీల నీరు అందుబాటులో ఉన్నప్పటికీ అందులో మహారాష్ట్ర వాటా 63 టీఎంసీలు ఉందని అధికారులు తెలిపి సంబంధించిన నివేదికలను సీఎం సమక్షంలో పెట్టారు. 148 మీటర్ల ఎత్తులో తుమ్మిడి హెట్టి నిర్మిస్తే కేవలం 14 టీఎంసీల వరకు ఎత్తిపోసే అవకాశాలు ఉంటాయని, 152 మీటర్ల ఎత్తులో ప్రాజెక్టు నిర్మిస్తే 76 టీఎంసీలను ఎత్తిపోయవచ్చని అధికారులు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. 150 మీటర్ల ఎత్తులో ప్రాజెక్టు నిర్మిస్తే వేయి ఎకరాలు, 152 మీటర్ల ఎత్తులో ప్రాజెక్టు నిర్మిస్తే 2,300 ఎకరాలు ముం పునకు గురవుతాయని అధికారులు సీఎం దృష్టికి తీసుకువచ్చారు.

152 మీటర్ల ఎత్తుకే అధిక ప్రాధాన్యం

ఈ సందర్భంగా సీఎం రేవంత్రెడ్డి మాట్లాడుతూ 152 మీటర్ల ఎత్తుకు ప్రాజెక్టు నిర్మిస్తేనే తెలంగాణకు బహుళ ప్రయోజనాలు ఉంటాయని ఆ మేరకు అధికారులు దృష్టి సారించాలని చెప్పారు. ముంపును తగ్గించేందుకు అధికారులు అధ్యయనం చేయడంతో పాటు మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చల ప్రక్రియ నిరంతరం కొనసాగించాలని ఆదేశించారు. మహారాష్ట్రలో ముంపునకు గురయ్యే భూములకు తగిన పరిహారం చెల్లించడానికి సిద్ధంగా ఉన్నామని, ఇందుకోసం అవసరమైన నిధులను జాయింట్ అకౌంట్లో ఉంచుతామని చెప్పారు. భూముల ముంపుపైన మహారాష్ట్ర ఎలాంటి సర్వే చేయించుకున్నా తమకు అభ్యంతరం లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మహారాష్ట్ర అధికారులకు కావాల్సిన సమాచారం ఎప్పటికప్పుడు అందించాలని సూచిం చారు ప్రాజెక్టు నిర్మాణంపై ఇప్పటికే చేసుకున్న ఒప్పందాలు, ఇతర అంశాలకు సంబంధించిన పత్రాలను మహారాష్ట్రకు అందజేయా లని అధికారులను ఆదేశించారు. సమీక్ష సమావేశంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో పాటు నీటి ఏరుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, నీటిపారుదల శాఖ కార్యదర్శి శ్రీధర్, ఇరిగేషన్ ఈఎన్సీ (జనరల్) రమేష్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

అంధకారానికి చరమగీతం

ట్రై కార్పొరేషన్లలో రూ.1720.83 కోట్లతో ఎల్ఈడీ వీధి దీపాల ఏర్పాటుకు గ్రీన్‌సిగ్నల్

పదేళ్ల పాటు నిర్వహణ బాధ్యతలు

బీఏసీ-విన్సీ గ్లోబల్ సంస్థకు అప్పగింత

ఉత్తర్వులు జారీ చేసిన పురపాలక శాఖ

ఒక్కో లైట్‌కు నెలకు రూ.153.60

లైట్ వెలగకుంటే రోజుకు రూ.100,

సీసీఎంఎస్ బాక్స్ పనిచేయకుంటే

రూ.1500 చొప్పున పెనాల్టీ

థర్డ్ పార్టీ ఏజెన్సీగా పర్యవేక్షించనున్న ఓయూ

ప్రజా దీవెన, హైదరాబాద్ : తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (క్యూర్) పరిధిలోని పలు ప్రాంతాల్లో తరచూ నెలకొంటున్న అంధకారానికి ఇక చెక్ పడనుంది. జీహెచ్ఎంసీ, మల్కాజ్‌గిరి, సైబరాబాద్ కార్పొరేషన్ల పరిధిలో కొత్త వెలుగులకు రంగం సిద్ధమైంది. క్యూర్ పరిధిలో 7,60,591 ఎల్ఈడీ వీధి దీపాల ఏర్పాటుకు పురపాలక శాఖ ఆమోదం తెలిపింది. ఒక్కో లైట్ ఏర్పాటు, నిర్వహణకు నెలకు రూ. 147 అప్‌సెట్ ధరగా నిర్ణయించగా.. బీఏసీ ఇన్‌ఫ్రాటెక్ ప్రైవేట్ లిమిటెడ్ – విన్సీ గ్లోబల్ ప్రైవేట్ లిమిటెడ్ (జాయింట్ వెంచర్) రూ. 153.60కు, బజాజ్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్–మ్యాట్రిక్స్ మీటర్స్ ప్రైవేట్ లిమిటెడ్ (కన్సార్షియం) రూ. 153.90కు బిడ్‌లు దాఖలు చేశాయి.

ఎల్–1 బిడ్డర్‌గా ఉన్న బీఏసీ–విన్సీని ఎంపిక చేస్తు మంగళవారం పురపాలక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఎల్ఈడీ వీధి దీపాలతోపాటు సెంట్రలైజ్డ్ కంట్రోల్ అండ్ మానిటరింగ్ సిస్టం (సీసీఎంఎస్) సంబంధిత వసతులతో ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. రూ. 1341.60 కోట్లతో (పన్నులు కాకుండా) పదేళ్ల కాల వ్యవధికి కాంట్రాక్టును అప్పగించారు. జీఎస్టీ, థర్డ్ పార్టీకి ఫీజు, ఇతరత్రా కలిపి ఈ మొత్తం రూ. 1720.83 కోట్లకు పెరగనుంది. కాంట్రాక్టు ఒప్పందం ప్రకారం వీధి దీపాల ఏర్పాటు, నిర్వహణను థర్డ్ పార్టీ ఏజెన్సీగా ఉస్మానియా యూనివర్సిటీలోని ఇంజనీరింగ్ విభాగం పర్యవేక్షించనుంది. ఇందుకు ఓయూకు రూ. 35 కోట్లు చెల్లించనున్నారు. ట్రై కార్పొరేషన్ల మధ్య ఆర్థిక బాధ్యతలను థర్డ్ పార్టీ ఏజెన్సీ విభజించనుంది. మొత్తం ప్రాజెక్టుకుగా నోడల్ ఏజెన్సీగా జీహెచ్ఎంసీ వ్యవహరిస్తుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

లైట్ వెలగకుంటే రోజుకు రూ.100 పెనాల్టీ


గతంలో పూర్వ జీహెచ్ఎంసీలో వీధి దీపాల ఏర్పాటు బాధ్యతను కేంద్ర ప్రభుత్వ సంస్థ 'ఎనర్జీ ఎఫిషియెన్సీ సర్వీసెస్ లిమిటెడ్ (ఈఈఎస్ఎల్)'కు ఏడేళ్ల కాలవ్యవధికి అప్పగించారు. ఆశించిన స్థాయిలో ఈఈఎస్ఎల్ పనిచేయకపోవడంతో క్యూర్ పరిధిలో ఎల్ఈడీ వీధి దీపాల ఏర్పాటుకు టెండర్ పిలిచారు. దీని ప్రకారం.. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వీధి దీపాలను నిర్వహించాల్సి ఉంటుంది. ఒప్పందం ప్రకారం పని చేయకుంటే కాంట్రాక్టు సంస్థకు పెనాల్టీ విధించనున్నారు. వీధి దీపాలు ఎక్కడ, ఏ సమయంలో వెలుగుతున్నాయన్నది డ్యాష్‌బోర్డులో అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించనున్నారు. రిమోట్‌తోనూ లైట్ల నిర్వహణ చేపట్టేలా కొత్త నిబంధన పెట్టారు. వెలగని లైట్ల మరమ్మతులు/కొత్తవి ఏర్పాటు నిర్ణీత సమయంలో చేయకుంటే ఒక్కో లైట్‌కు రోజుకు రూ. 100 చొప్పున పెనాల్టీ విధించనున్నారు. సీసీఎంఎస్ బాక్సులు పనిచేయకుంటే రోజుకు రూ. 1500 జరిమానా విధించవచ్చని ఒప్పందంలో ఉందని అధికారి ఒకరు తెలిపారు. ట్రై కార్పొరేషన్లే ఈ ప్రాజెక్టుకు నిధులు సమకూరుస్తాయి. వాటి పరిధిలో ఏర్పాటు చేసే దీపాల ఆధారంగా ఆ వాటాను విభజించారు.

ప్రజా ప్రభుత్వంలో రైతుకు బోనస్

వరి వేస్తే ఉరే అన్నది నాటి సర్కారే..

ప్రజా ప్రభుత్వం రైతులకు బోనస్ ఇస్తోంది

మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



ప్రజా దీవెన, హైదరాబాద్ : : తొమ్మిదిన్నరేళ్లు రాజ్యాన్ని ఏలి పేదోళ్ల కష్టాలు పట్టించుకోకుండా... ప్రజాధనాన్ని లూటీ చేసింది, ప్రజలను పేదవాళ్లని చేసింది నాటి దొరలేనని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీలోని 14, 15, 16 వార్డులు, తెల్దారుపల్లి గ్రామంలో రూ. 3కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు మంగళవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం వరి వేస్తే ఉరే అనిఅందని, కానీ తమ ప్రజా ప్రభుత్వం వరి వేసిన రైతులకు బోనస్ ఇచ్చి ఆర్థికంగా ప్రోత్సహిస్తోందన్నారు. నాటి ప్రభుత్వ పెద్దలు స్వలాభం కోసం రాష్ట్ర సొత్తును కొల్లగొట్టారని విమర్శించారు. ఇందిరమ్మ ప్రభుత్వం ప్రతీ పేదింటికి సంక్షేమ ఫలాలను అందిస్తోందని, ఇప్పటికే 74 వేల ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. రాష్ట్రంలో రూ. 40వేల కోట్లతో అర్హులైన పేదలకు 8లక్షల ఇళ్లను ఇచ్చామన్నారు. 120 ఏళ్ల క్రితం భూముల సర్వేలు జరిగాయని.. మళ్లీ ప్రజా ప్రభుత్వంలో భూముల సమగ్ర సర్వే చేసి అర్హులైన రైతులందరికీ భూధార్ కార్డులు అందజేస్తున్నామన్నారు. పాలేరు నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో భూ సర్వే చేయాలని ఖమ్మం కలెక్టర్‌ను మంత్రి ఆదేశించారు. మ్యాపులతో కూడిన సర్వేతో భూధార్ కార్డులను ప్రతీ భూహక్కుదారుకు ఇస్తామన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ఇప్పటి వరకు రూ. 40కోట్ల వరకు అభివృద్ధి పనులు చేశామని, తెల్దారుపల్లి ప్రజల కోసం నాగార్జునసాగర్ కాల్వపై రూ. 5కోట్లతో బ్రిడ్జి నిర్మాణానికి అనుమతులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. కాగా, రెవెన్యూ, హౌసింగ్, భూ సర్వే శాఖలకు సంబంధించిన సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, వాటి పరిష్కారానికి సమన్వయంతో చర్యలు తీసుకునేందురు జిల్లా స్థాయి సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నట్లు పొంగులేటి పేర్కొన్నారు. ఇప్పటికే తొమ్మిది ఉమ్మడి జిల్లాల్లో సమీక్షలు పూర్తి చేసినట్లు తెలిపారు. బుధవారం శామీర్‌పేటలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఉద్యమకారులకు అప్పులు - కల్వకుంట్ల కుటుంబానికి ఆస్తులు

ఉద్యమకారుల మద్దతుతో అధికారంలోకి వచ్చిన కల్వకుంట్ల కుటుంబం తమ పాలనలో... ప్రజలకు, ఉద్యమకారులకు చేసింది శూన్యమని పొంగులేటి ఎక్స్ వేదికగా విమర్శలు గుప్పించారు. 'ఉద్యమంలోకి వెళ్లి జీవితం పాడు చేసుకున్నా' శీర్షికతో ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనాన్ని ఎక్స్‌లో ట్యాగ్ చేస్తూ పైవిధంగా స్పందించారు. ఒకప్పుడు ఎకరం భూమి కూడా లేని స్థితిలో ఉన్న కల్వకుంట్ల కుటుంబం రూ.కోట్ల కొద్దీ అక్రమ సంపదను కూడబెట్టుకుంటూ, విలాసవంతమైన ఫాంహౌసులు నిర్మించుకున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా ఉద్యమకారుల జీవితాలు బాగుపడలేదంటూ... అప్పుల బాధ తట్టుకోలేక బచ్చన్నపేట మండలం కొన్నె గ్రామానికి చెందిన ఉద్యమకారుడు వేముల లక్ష్మణ్‌గౌడ్ ఆత్మహత్య చేసుకున్నారన్న వార్త తెలిసి మనస్తాపం కలిగిందన్నారు.

ఇక్కడ ఇక ఎగిరేది కమలం జెండాయే

సర్ వద్దంటే వీపులు సాఫే!

ఓటర్ల జాబితాలో ఇప్పటికీ ఇందిర, పీవీల పేర్లు

చనిపోయిన వారి పేర్లు తొలగించాలా వద్దా?

ఇటలీ సంతతి వారు ప్రధాని పదవి కోసం తాపత్రయ పడుతున్నారు

నిర్మల్లో బీజేపీ పాదయాత్రలో నిప్పులు చెరిగిన కేంద్ర మంత్రి బండి సంజయ్



ప్రజా దీవెన, ఆదిలాబాద్: ఎన్నికల సంఘం పారదర్శకంగా చేపడుతున్న ఓటర్ల సవరణ ప్రక్రియ (సర్) వద్దని అడ్డుకునే వారి వీపంతా సాఫ్ చేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపు నిచ్చారు. దశాబ్దాల కిందట చనిపోయిన మాజీ ప్రధానమం త్రులు ఇందిరగాంధీ, దీని నర్సింహారావు పేర్లు ఇప్పటికి ఓటర్ల జాబితాలో పేర్లు ఉన్నాయని, చనిపోయిన వారి పేర్లను తొల గెంచవంటే కాంగ్రెస్ నేతలు అడ్డుకోవడం విడ్డూరంగా ఉం దని బండి సంజయ్ ధ్వజమెత్తారు. సర్ ప్రక్రియకు మద్దతుగా నిర్మల్ జిల్లా కేంద్రంలో మంగళవారం చేపట్టిన మహాపాద యాత్ర శాంతినగర్ నుండి వివేకనంద చౌక్ రెండు కిలోమీటర్ల పొడవున సాగింది. తెలంగాణ వ్యవహారాల ఇంచార్జి సునిల్ బన్సల్ సహాయ ఇంచార్జీలు అభయ్ పాటిల్, రేఖాశర్మ, రాష్ట్ర అధ్యక్షుడు రాంచంద్రారావు, కేంద్రమంత్రి బండి సంజయతో సహా బీజేపీ ఎల్పీ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఎంపీ ఈటెల రాజేందర్, గోడం నగేష్ ,బిజెపి ఎమ్మెల్యేలు వర్షాన్ని లెక్క చేయకుండా నేతలు పాదయాత్రలో పాల్గొన్నారు. ఈసంద ర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ పాదయాత్ర ర్యాలీలో కాంగ్రెస్, వీఆర్ఎస్ విధానాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డా రు. సర్ వద్దని గగ్గోలు పెడుతూ అడ్డుకుంటున్న నేతల వీపులు సాఫ్ చేయాలని దేశవ్యాప్తంగా సర్ ప్రక్రియకు మద్దతుగా ప్రజ లు ముందుకు వస్తున్నారని అన్నారు.

ప్రధాని పదవి కోసం ఇటలీ సంతతి వ్యక్తులు కలలు కంటున్నారు

ఈదేశానికి కాంగ్రెస్ పార్టీ రాక్షససేనగా వ్యవహరిస్తోందని ఆపార్టీ నాయకులు వేసే నిందలన్నింటిని ప్రధాని నరేంద్రమోడీ గరళకంఠుడిలా భరిస్తున్నారని అన్నారు. నీ ముత్తాత, నానమ్మ నీ తండ్రి హయంలో "సర్ ప్రక్రియ చేపట్టినప్పుడు కాం గ్రెస్ పార్టీ ఎందుకు వ్యతిరేకించలేదని హుల్ గాంధీస్ బండి సంజయ్ సూటిగా ప్రశ్నించారు. ఈదేశ పౌరులనే ప్రధా నిగా, ఎంపీలుగా ప్రజలు ఎన్నుకుంచారని, ఇవిలీ సంతతికి చెందిన వ్యక్తులు ప్రధాని పదవి కోసం కలలు గనడం విడ్డూరంగా ఉందని బండి సంజయ్ ఎద్దేవ చేశారు. బంగ్లాదేశ్. పాకిస్తాన్ లాంటి కోని కిస్గాగాళ్లు ప్రధానిగా, సిఎంగా నిర్ణయిస్తామంటే ఊరుకునే ప్రశ్నే లేదని హెచ్చ రించారు. అట్లాంటి వారిని ఉరికించి ఉరికించి కొడుతామని ఘాటుగా సంజయ్ హెచ్చరించారు దేశవ్యాప్తంగా సిఎఎ. ఎన్ ఆర్ సీలను వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్ పార్టీని ప్రజలు తరిమి కొట్టాలనిపిలుపునిచ్చారు.

బీఆర్ఎస్, కాంగ్రెస్ తీరుపై దుమ్మెత్తి పోసిన బండి సంజయ్

సర్ ప్రక్రియపకడ్బందీగా అమలులోకి తేవాలని కేంద్ర హోంశాఖామంత్రి అమిత్ షా పాదయాత్ర చేపడితే లక్షలాది మంది తరలి వచ్చి మద్దతుగా నిలుస్తున్నారని బండినంజయ్ గుర్తు చేశారు. ఈయాత్రలో అమిత్ షాకు తాము మర్యాద పూర్వకంగా వందనం చేస్తే తనను బిజెపి చీఫ్ రాంచంద్రరావు ను సోషల్ మీడియాలో కించపర్చేవిధంగా బిఆర్ఎస్, కాం గ్రెస్ నేతలు సోషల్ మీడియో స్క్రోల్ చేస్తున్నారని మండి పడ్డారు. మీలాగా మద్యంమందు పోసే కల్చర్, డబ్బు సంచులు ఢిల్లీ పెద్దలకు చేరవేసే సంస్కృతి తమకు లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్, ఓఆర్ఎస్ నేతలను ప్రజలు ఉరికించి కొట్టే రోజులు దగ్గరపడ్డాయని ఆయన హెచ్చరించారు.

తెలంగాణలో ఎగిరేది కాషాయ జెండానే

తెలంగాణ గడ్డపై రంగురంగుల జెండాలకు తావులేదని ఇక ఎగురబోయేది కాషాయ జెండా మాత్రమేనని బండినం జయ్ ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలంతా మోడీ వైపు కాషాయ జెండావైపే మొగ్గుచూపుతున్నారని స్పష్టం చేశారు. బిజెపి చీఫ్ రామచంద్రరావు నాయకత్వంలో ఖచ్చితంగా అధి కారంలోకి తీసుకువచ్చి తీరుతామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో విద్యుత్ కొరత, కరువు సమస్యలతో రైతులు అల్లాడిపోతున్నా రని వారిని ప్రభుత్వం పట్టించుకునే పరిస్థితి లేదని అన్నారు. పెన్షన్లు లేక వృచులు, కొలువులు రాక నిరుద్యోగులు, సంక్షేమ పథం'లు అందక మహిళలు" లా అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పాలనలో' అనిచివేతకు గురయ్యారని విమర్శించాడు. కాంగ్రెస్ నేతలు తమతీరు మార్చుకోకపోతే దేశంలో ఎన్ఐరేని చట్టాన్ని తీసుకువచ్చి తీరుతామని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో ఎంపీ ఈటెలరాజేందర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ సాఫీగా జరుగుతుంటే కాంగ్రెస్ నేతలు అడ్డుకోవడం శోచనీయమని అన్నారు. బిజెపి ఆధ్వర్యంలో అమిత్ షా ఇచ్చిన పిలుపుమేర కు సర్ ప్రక్రియ పకడ్బందీగా అమలుపర్చేందుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

తుఫాను ప్రభావం దృష్ట్యా జాగ్రత్తలు తీసుకోవాలి

రైతులకు వ్యవసాయ మంత్రి తుమ్మల సూచన



ప్రజా దీవెన, హైదరాబాద్: మురసు తుఫాను ప్రభావం నేపథ్యంలో నష్టం వాటిల్లకుండా ఉండేందుకు పంటల కోతలను తాత్కాలికంగా వాయిదా వేసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకు విజ్ఞప్తి చేశారు. అలాగే రైతులు పంటల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, ఇందుకు వారిని అప్రమత్తం చేయాలని వ్యవసాయశాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం సచివాలయం నుంచి తుమ్మల 'రైతు నేస్తం' వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ఎల్నినో ప్రభావంతో యాసంగి సీజన్లో వర్షపాతం, నీటి లభ్యతలో మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధిక నీటి అవసరం ఉన్న పంటల విషయంలో పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలని, తక్కువ నీటితో సాగు చేసుకునే చిరుధాన్యాలు, పశుగ్రాస పంటలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. కాగా, నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం వడ్డేపల్లికి చెందిన రిటైర్డ్ మేజర్, ప్రకృతి వ్యవసాయ రైతు సీహెచ్ నవీన్ కుమార్ తన సమీకృత వ్యవసాయ విజయ గాథను రైతులతో పంచుకున్నారు. భారత సైన్యంలో మేజర్గా పనిచేసిన ఆయన ప్రస్తుతం తన కుటుంబ సభ్యులతో కలిసి 15 ఎకరాల్లో సేంద్రియ పద్ధతుల్లో వ్యవసాయం చేస్తున్నారు. వరి, కూరగాయల సాగుతో పాటు పాడి పశువులు, నాటుకోళ్లు, చేపల పెంపకం, మునగ, నేపియర్ గడ్డి, బంతిపూల సాగు చేపడుతున్నారు. వర్మీ కంపోస్టు, వర్మీవాష్, ప్రకృతి వ్యవసాయ కషాయాలను తయారుచేసి విక్రయిస్తున్నారు. బయో రిసోర్స్ సెంటర్ ఏర్పాటుచేసి ఇతర రైతులకు సేంద్రియ ఎరువులు, జీవఉత్పత్తుల తయారీకి అవసరమైన సామగ్రి అందిస్తున్నామని వివరించారు. నవీన్ కుమార్ను మంత్రి తుమ్మల ప్రత్యేకంగా అభినందించారు.

సర్కారుపై సమరమే!

కేసీఆర్పై కక్షతో కాళేశ్వరాన్ని పడావుపెట్టిండు

బాంబులు పెట్టి బరాజ్ను పేల్చాలని కుట్ర

రేవంత్ చేతగానితనం వల్లే రాష్ట్రంలో కరువు

రోజుకు రెండు టీఎంసీలు వృథాగా పోతుంటే

ఎత్తిపోయకుండా తమ్మిడిహట్టి అని రాగమేంది?

మాజీ మంత్రి వేముల ప్రశాంత్రెడ్డి ధ్వజం

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బీఆర్ఎస్ నేతలతో

కలిసి మేడిగడ్డ వద్ద గోదావరి జలాల పరిశీలన

బరాజ్ వద్దకు వెళ్లకుండా అడ్డుకున్న పోలీసులు

మెయిన్ గేట్ వద్ద బీఆర్ఎస్ బృందం నిరసన



ప్రజా దీవెన, జయశంకర్ భూపాలపల్లి, నవంబర్ 3: కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి నీళ్లెత్తిపోయకుంటే ఉమ్మడి నిజామాబాద్ జిల్లా రైతులను కూడగట్టి కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరుబాట పడుతామని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్రెడ్డి హెచ్చరించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మేడిగడ్డ బరాజ్ను ఎమ్మెల్యేలు గణేశ్గుప్తా, గంప గోవర్ధన్, మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్రెడ్డి, బాజిరెడ్డి గోవర్ధన్రెడ్డి, సురేందర్, పుట్ట మధుకర్, నిజామాబాద్ జడ్పీ మాజీ చైర్మన్ విఠల్రావుతో కలిసి మంగళవారం ఆయన సందర్శించారు. గోదావరిలోకి దిగి సముద్రంలోకి వృథాగా పోతున్న నీటిని చూసి ఆవేదన వ్యక్తంచేశారు. అనంతరం నీటి ప్రవాహంలోనే ప్రశాంత్రెడ్డి మీడియాతో మాట్లాడారు. గోదావరి నీళ్లన్నీ సముద్రంలోకి వృథాగా పోతుంటే రేవంత్ పాలనలో రాష్ట్ర సంపదంతా రాహుల్ పాలవుతున్నదని విమర్శించారు. కాంగ్రెస్కు ఓటేస్తే గోసపడ్తామని కేసీఆర్ చెప్పిన మాట ఇవాళ నిజమవుతున్నదని, మేడిగడ్డ బరాజ్ నుంచి రోజుకు 22వేల క్యూసెకుల నీళ్లు సముద్రంలో కలుస్తుంటే ప్రభుత్వం ఏం చేస్తున్నదని ప్రశ్నించారు. మేడిగడ్డ వద్ద వృథాగా పోతున్న నీటిని ఎత్తిపోయమంటే, రేవంత్రెడ్డి మాత్రం సిగ్గులేకుండా తమ్మిడిహట్టి వద్ద బరాజ్ కడుతామని కొత్త రాగం ఎత్తుకున్నారని నిప్పులుచెరిగారు. మేడిగడ్డ వద్ద రోజుకు 22వేల క్యూసెకుల ప్రవాహం ఉండగా, తమ్మిడిహట్టి వద్ద 4వేల క్యూసెకులే ఉన్నదన్న విషయాన్ని గుర్తించాలని సూచించారు. కాళేశ్వరం నుంచి వృథాగా పోతున్న జలాలను వెంటనే ఎత్తిపోసి ఎస్సారెస్పీ, నిజాంసాగర్, మిడ్మానేరు, రంగనాయకసాగర్, కొండపోచమ్మసాగర్ను నింపాలని డిమాండ్ చేశారు.

బరాజ్ను పేల్చేందుకు రేవంత్ కుట్ర!

కాళేశ్వరం నీళ్లిస్తే కేసీఆర్కు పేరొస్తుందనే కక్షతోనే రేవంత్రెడ్డి బరాజ్ను బాంబులతో పేల్చి ధ్వంసం చేయాలని కుట్రలు చేశారని ప్రశాంత్రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. మేడిగడ్డ వద్ద గేట్లు మూయకుండానే రోజుకు రెండు టీఎంసీల నీళ్లు ఎత్తిపోయవచ్చని నిపుణులు చెప్పినా ముఖ్యమంత్రి నిర్లక్ష్యం చేస్తున్నారని ధ్వజమెత్తారు. కేవలం తన గురువు చంద్రబాబు కోసం గోదావరి జలాలను ఆంధ్రాకు వదిలేస్తున్నారని విమర్శించారు. బరాజ్లోని 86 గేట్లు మూడు వర్షాకాలాల్లో ప్రతిరోజూ లక్షల క్యూసెక్కుల వరదను తట్టుకొని నిటారుగా నిలబడ్డాయని, రేవంత్రెడ్డి మాత్రం మూడేండ్ల నుంచి కాళేశ్వరం కూలిందని, బరాజ్ కొట్టుకుపోయిందని దుష్ప్రచారం చేస్తున్నారని నిప్పులు చెరిగారు. బరాజ్ ఇలాగే ఉంటే కేసీఆర్కు పేరొస్తుందనే బాంబులు పెట్టి పేల్చితే రెండు పిల్లర్లు చిన్నగా క్రాక్ వచ్చాయని ఆరోపించారు. వాటిని రిపేర్ చేయడం చేతగాక, తమ్మిడిహట్టి వద్ద కొత్త ప్రాజెక్టు కడుతానడం విడ్డూరంగా ఉన్నదని దుయ్యబట్టారు. కావాలనే కాళేశ్వరాన్ని పడావు పెట్టి రైతుల నోట్లో మట్టికొట్టారని దుమ్మెత్తిపోశారు. రేవంత్రెడ్డి బుద్ధి తెచ్చుకొని ఇప్పటికైనా రైతులకు నీళ్లు ఎత్తిపోయాలని, లేకపోత పురుగులపడి పోతాడంటూ హెచ్చరించారు. లేకపోతే రైతులతో కలిసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తామని చెప్పారు.

కూటమి కుమ్మేసింది!

పుర పోరులో 12 కార్పొరేషన్లు, 83 మునిసిపాలిటీలు కూటమికే!

అమరావతి: 'పట్టణం' కూటమికి జైకొట్టింది. అధికార కూటమి అభ్యర్థులకే పట్టం కట్టింది. రెండున్నరేళ్ల కిందట జరిగిన సార్వత్రిక ఎన్నికల ఫలితమే 'పుర' ఎన్నికల్లో పునరావృతమైంది. టీడీపీ గెలుపు గాలికి వైసీపీ గల్లంతైపోయింది. చివరికి... వైఎస్ కుటుంబానికి కంచుకోటగా భావించే కడప ఖిల్లాకు సైతం 'కూటమి' బీటలు కొట్టింది. జగన్ సొంత గడ్డ పులివెందుల మునిసిపాలిటీ కూడా టీడీపీ ఖాతాలో పడింది. 'వైఎస్' కుటుంబం నుంచి పులివెందుల చేజారడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం. పులివెందుల, పుంగనూరు, కుప్పంలో అధికార పార్టీ రిగ్గింగ్ చేసిందన్న జగన్ ఆరోపణలను తిప్పి కొడుతూ... రాష్ట్రమంతా వైసీపీకి వ్యతిరేకంగానే ఓటేసింది. కూటమి నాయకులు ప్రలోభపెట్టారన్న వైసీపీ ఆరోపణల్లో పస లేదని తేల్చేసింది. అటు కార్పొరేషన్లు, ఇటు మునిసిపాలిటీల్లో కూటమి అభ్యర్థులు ఏకపక్ష విజయం నమోదు చేశారు. స్థానిక ఎన్నికల్లో తొలిదశగా ఈనెల 1వ తేదీన నగర పాలక, పురపాలక స్థానాలకు పోలింగ్ జరిగిన సంగతి తెలిసిందే! మంగళవారం ఆయా కేంద్రాల్లో ఓట్ల లెక్కింపు మొదలైంది. పలు చోట్ల భారీ వర్షాలు, బ్యాలెట్ల లెక్కింపు కావడంతో రాత్రి పొద్దుపోయేదాకా ఫలితాలు వెలువడుతూనే ఉన్నాయి. తుది సమాచారం అందేసరికి... ఎన్నికలు జరిగిన 13 మునిసిపల్ కార్పొరేషన్లలో 12చోట్ల కూటమిదే ఆధిక్యం! బీజేపీ అభ్యర్థి పోటీ చేసిన అనంతపురంలో మాత్రం వైసీపీ అభ్యర్థి ముందంజలో ఉన్నారు. ఇక... ఎన్నికలు జరిగిన 86 మునిసిపాలిటీల్లో 83 పీఠాలపై 'కూటమి' పాగా వేయడం ఖాయమైంది. పలు కార్పొరేషన్లలో కూటమి అభ్యర్థులు భారీ మెజారిటీతో గెలుపు సాధించారు. మొత్తంగా... అనంతపురం కార్పొరేషన్తోపాటు నంద్యాల జిల్లా నందికొట్కూరు, బేతంచర్ల, తిరుపతి జిల్లా నాయుడుపేట మాత్రమే వైసీపీ ఖాతాలో పడ్డాయి.

గెలిపించిన అభివృద్ధి.. సమన్వయం

ప్రభుత్వ పనితీరుతోపాటు కూటమి పార్టీల మధ్య సమన్వయం, అభ్యర్థుల ఎంపికలో 'సోషల్ ఇంజనీరింగ్'... వీటన్నింటి ఫలితమే పురపోరులో ఘనవిజయం! 2024లో అధికారంలోకి వచ్చిన తర్వాత కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మంచి ఫలితాలను ఇచ్చాయి. దీనికి స్థానిక ఎన్నికల్లో సీట్ల సర్దుబాటులో కూటమి పార్టీల అగ్రనేతల సమన్వయం, సంయమనం తోడయ్యాయి. సీట్ల సర్దుబాటు ఫలించదని, 'కూటమి' విజయానికి రెబల్స్ గండి కొడతారని వచ్చిన అంచనాలు పటాపంచలయ్యాయి. క్షేత్రస్థాయిలోనూ టీడీపీ, జనసేన, బీజేపీ మధ్య ఓట్ల బదిలీ సవ్యంగా జరిగింది. కర్నూలు జిల్లా ఆదోని మునిసిపాలిటీలో మాత్రమే జనసేన రెబల్ అభ్యర్థి గెలుపొందారు. ఇక్కడ టీడీపీ అభ్యర్థి ఓటమి పాలయ్యారు. బీజేపీకి కేటాయించిన విజయనగరం జిల్లా నెల్లిమర్ల మునిసిపాలిటీలో టీడీపీ రెబల్ అభ్యర్థి విజయం సాధించారు. వెరసి... బీజేపీకి దక్కిన స్థానాల్లో రెండు కూటమి రెబల్స్ సత్తా చాటారు. ఇక... సార్వత్రిక ఎన్నికల్లో వంద శాతం స్ట్రైక్ రేట్ సాధించిన జనసేన... 'పుర పోరు'లోనూ అదే జోరు కనబరిచింది. మేయర్, చైర్మన్ స్థానాల్లో కూటమి తరఫున బరిలోకి దిగిన జనసేన అభ్యర్థులంతా విజయం సాధించారు.

20 వేల మెగావాట్లు దాటిన విద్యుత్ వినియోగం

రాష్ట్రానికి భారీగా వస్తున్న పెట్టుబడులకు ఇదే నిదర్శనం

ఈఆర్సీ ప్రజాభిప్రాయ సేకరణలో ఎంపీ చామల కిరణ్ రెడ్డి

ప్రజా దీవెన, హైదరాబాద్: పునరుత్పాదక విద్యుత్ కొనుగోలుపై తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి (టీజీఈఆర్సీ)లో నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో అధికార, ప్రతిపక్ష పార్టీల నేతలు తమ అభిప్రాయాలను వాడీవేడిగా వినిపించారు. కల్యాణ్ నగర్ టీజీఎస్ కాలనీలో విద్యుత్ నియంత్రణ భవన్ కోర్టు హాల్లో టీజీఈఆర్సీ చైర్మన్ జస్టిస్ దేవరాజు నాగార్జున, సభ్యులు రఘు కంచర్ల, చెరుకూరి శ్రీనివాసరావు ఈ ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. రాష్ట్రంలో కరెంట్ కోతలతో 2014కు ముందు రోజులు కనిపిస్తున్నాయని, విద్యుత్ ఉత్పత్తి, సరఫరాలో ప్రభుత్వం విఫలమైందని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి విమర్శించారు. అక్టోబరులో విద్యుత్ వినియోగం 20 వేల మెగావాట్లకు చేరిందని, రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తున్నాయనేదానికి ఇదే నిదర్శనమని ఎంపీ చామల కిరణ్కుమార్ రెడ్డి అన్నారు. తొమ్మిదినరేళ్లు విద్యుత్ శాఖ మంత్రిగా పనిచేసిన జగదీశ్ రెడ్డి అవాస్తవాలు మాట్లాడి వె ళ్లిపోయారన్నారు. భద్రాద్రి, యాదాద్రిలో సబ్ క్రిటికల్ టెక్నాలజీ వాడటం వల్లే నిర్మాణ వ్యయం ఎక్కువైందని బీఆర్ఎస్ను విమర్శించారు. బొగ్గు, నీటి వనరులు లభ్యమయ్యే దగ్గర కట్టలేదన్నారు. యాదాద్రి పవర్ ప్లాంట్ను జీ9 బొగ్గు కోసమే కట్టారని, అది విదేశాల్లో మాత్రమే దొరుకుతుందన్నారు.

భూమి సమస్యలపై ఏఐ సాయంతో ఉత్తర్వులా?

జనగామ కలెక్టర్పై హైకోర్టు ఆగ్రహం

ప్రజా దీవెన, హైదరాబాద్: భూవివాదాలు, రెవెన్యూశాఖ వ్యవహారాల్లో ఇచ్చే ఉత్తర్వుల ప్రభావం సాధారణ ప్రజలు, రైతుల హక్కులపై తీవ్రంగా ఉంటుందని, అలాంటి విషయాల్లో కలెక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఎలా అని హైకోర్టు ప్రశ్నించింది. భూమి సమస్యల దరఖాస్తుల విషయంలో జనగామ కలెక్టర్ కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్– ఏఐ) వినియోగించి ఉత్తర్వులు ఇస్తుండటాన్ని తప్పుబట్టింది. సెప్టెంబర్ 8న ఆ కలెక్టర్ ఇచ్చిన ఉత్తర్వులను సస్పెండ్ చేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది. దీనిపై వివరణ ఇవ్వాలని రెవెన్యూశాఖ ముఖ్యకార్యదర్శి, జనగామ కలెక్టర్, దేవరుప్పుల తహసీల్దార్ తదితరులకు నోటీసులు జారీచేసింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగంపై వివరణ ఇవ్వాలని అడ్వకేట్ జనరల్ సుదర్శన్రెడ్డికి ఉత్తర్వులు జారీచేసింది. జనగామ జిల్లా దేవరుప్పుల మండలం పెద్దమడూర్కు చెందిన మేడిపల్లి కొమురయ్య దాఖలు చేసిన పిటిషన్పై జస్టిస్ శ్రవణ్కుమార్ ధర్మాసనం విచారణ చేపట్టింది. వాదనలు విన్న ధర్మాసనం.. జనగామ కలెక్టర్ తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. తదుపరి విచారణను 18కి వాయిదా వేసింది.

జనవరిలో 4 క్యాన్సర్ స్క్రీనింగ్ యూనిట్లు

అన్ని జిల్లాలకు క్యాన్సర్ వైద్య సేవలు: మంత్రి దామోదర

ప్రజా దీవెన, హైదరాబాద్: రాష్ట్రంలో జనవరి నాటికి నాలుగు కొత్త మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ యూనిట్లను అందుబాటులోకి తీసుకురానున్నట్లు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడించారు. హైదరాబాద్కే పరిమితమైన క్యాన్సర్ వైద్య సేవలను రాష్ట్రంలోని అన్ని జిల్లాలకూ విస్తరించామని, డే కేర్ క్యాన్సర్ సెంటర్ల ద్వారా కీమో థెరపీ సేవలు అందిస్తున్నామన్నారు. రీజనల్ క్యాన్సర్ సెంటర్ల ఏర్పాటుకు చర్యలు ప్రారంభించామని మంత్రి వెల్లడించారు. మంగళవారం ఆయన ప్రభుత్వ ఆస్పత్రులో పేషెంట్లకు అందుతున్న వైద్య సేవలపై సమీక్ష చేశారు. ఎంఎన్జే, నిమ్స్ ఆస్పత్రుల్లో క్యాన్సర్ పేషెంట్లకు అందిస్తున్న వైద్య సేవలను మంత్రికి అధికారులు వివరించారు. జిల్లాల్లో కీమోథెరపీ సేవలు పొందుతున్న పేషెంట్ల సంఖ్యను మరింత పెంచేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. క్యాన్సర్ ప్రివెన్షన్, స్క్రీనింగ్, ట్రీట్మెంట్ విషయంలో ఆరోగ్యశాఖ తీసుకుంటున్న చర్యలపై డాక్టర్ నోరి దత్తాత్రేయుడు సంతృప్తి వ్యక్తం చేశారు.

నినాదాలకి పరిమితమైన పేదరిక నిర్మూలన

గతంలో నినాదాలకే పరిమితమైన పేదరిక నిర్మూలన

ప్రస్తుతం ప్రజల జీవితాల్లో వాస్తవ మార్పులు

పుణె అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో ప్రధాని మోడీ

హింజవాడి నుంచి 23 కిలోమీటర్ల మెట్రో లైన్



పుణె: గత 10,12 ఏళ్లలో భారతదేశంలో దాదాపు 50 కోట్లమంది ప్రజలు తీవ్ర పేదరికాన్ని అధిగమించారని ప్రధానమంత్రి లో దేశం! నరేంద్ర మోడీ వెల్లడించారు. పేదరిక నిర్మూలనలో క్షేతస్థాయిలో గణనీయమైన పురోగతి సాధిస్తోందని పేర్కొన్నా రు. గతంలో పేదరిక నిర్మూలన కేవలం నినాదాలకే పరిమితమైం దని, ప్రస్తుతం ప్రజల జీవితాల్లో వాస్తవ మార్పులు చోటుచేసుకుం టున్నాయని అన్నారు. మంగళవారం వీడియోకాన్ఫరెన్స్ ద్వారా పుణె మెట్రో లైన్-3 (పింక్ లైన్)ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఇటీవల విడుదలైన ప్రపంచ బ్యాంకు నివేదికను ఉటంకిస్తూ, గత 10-12 ఏళ్లలో దేశంలో సుమారు 50 కోట్ల మంది తీవ్ర పేదరికం నుంచి బయటపడ్డారని చెప్పారు. పేదలకు కేవలం ఆర్థిక సహాయం అందించడమే కాకుండా, ఆత్మవిశ్వాసం అవకాశాలు కల్పించి వారు స్వయంగా పేదరికాన్ని అధిగమించేలా చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. మౌలిక సదుపాయాల కల్పన, సంక్షేమ పథం ల అమలుకు ప్రభుత్వం పెద్దఎత్తున పెట్టుబడులు పెడుతోందని ప్రధాని పేర్కొన్నారు. ఈ చర్యలు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంతో పాటు ఉపాధి అవకాశాలను సృష్టిస్తున్నాయ ని చెప్పారు. దేశ ఆర్థికాభివృద్ధి. పేదరిక నిర్మూలన రెండూ పరస్పరం ముడిపడి ఉన్నాయని అభిప్రాయపడ్డారు.

లబ్ధిదారులకు నేరుగా సంక్షేమ ఫలాలు

గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రారంభించిన గరీబ్ కళ్యాణ్ మేళా కార్యక్రమా కార్యక్రమాన్ని ఈ సందర్భంగా మోడీ గుర్తుచేసుకున్నారు. సంక్షేమ పథకాల ప్రయోజనాలను నేరుగాఅర్హులైన లబ్ధిదారులకు చేరవేయడం, వారు పేద రికాన్ని అధిగమించేలా ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రజలకు కేవలం సహాయం అందిం చడం కంటే, వారిని ఆర్థికంగా, సామాజికంగా సాధికారులను చేయడం పైనే ప్రభుత్వ విధానం దృష్టి సారించిందని స్పష్టం చేశారు.

ప్రజా రవాణా బలోపేతానికి కీలక ముందడుగు

దేశంలో ఆధునిక ప్రజా రవాణా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా పుణె మెట్రో ప్రాజెక్టుల్లో మరో కీలక ముందడుగు పడింది. దాదాపు రూ.21,800 కోట్ల విలువైన మెట్రో ప్రాజెక్టులను ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రారంభం చడంతో పాటు, మరికొన్ని కొత్త మార్గాలకు వర్చువల్ శంకుస్థా పన చేశారు. వికసిత భారతం లక్ష్య సాధనలో పుణె నగరం కీలక పాత్ర పోషి స్తోందని, మెట్రో నెట్వర్క్ విస్తరణ నగర అభివృద్ధికి కొత్త ఊపునిస్తుందని ఆయన పేర్కొ న్నారు. హింజ డి-మా సీ నుంచి శివాజీనగర్ వరకు నిర్మించిన 23 కిలోమీటర్ల మెట్రో లైన్- శీను ప్రధాని వర్చువల్గా ప్రారంభించారు. అదేవిధంగా పుణె మెట్రో రెండో దశలో భాగం గా వనాజ్-బాం దని చౌక్, రామ్వాడి-వికల్వాడి, ఖరార్-ఖడక్ వా స్లా, నల్ స్టాప్-మాణిక్ బాగ్ మార్గాలకు ఆయన శంకుస్థాపన చేశారు. హింజవాడ-శివాజీనగర్ మెట్రో లైన్-1లో మరో ప్రత్యేకత ఉంది. ఈ మార్గంలో రైళ్లను పూర్తిగా మహిళా ఆపరేటర్లే నిర్వహించను న్నారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, కేంద్ర మంత్రి మనోహర్ లాల్ పర్చువల్ గా పాల్గొనగా, ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, ఉప ముఖ్యమంత్రులు ఏర్నాద్ షిండే, సునేత్ర పవార్, కేంద్ర సహాయ మంత్రి మురళీధర్ మోహోల్ తదితరులు హాజరయ్యారు.

అగ్రరాజ్యంలో సర్వత్ర ఉత్కంఠ

ఓటెత్తిన అమెరికా..నేడే మధ్యంతర తీర్పు!

57 మిలియన్లకు పైగా ముందస్తు ఓట్లు నమోదు

కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు, వరదలతో అంతరాయం

పోలింగ్ కేంద్రాల మార్పు,, ఓటర్లకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

మొదలైన కౌంటింగ్.. సర్వత్రా ఉత్కంఠ..

యూఎస్ వైపు ప్రపంచం చూపు

డెమొక్రాట్ల ఆధిక్యంపై భారీ అంచనాలు..

గెలుపు ధీమాలో ట్రంప్

న్యూఢిల్లీ : అమెరికాలో మధ్యంతర ఎన్నికల పోలింగ్ ఉ త్సాహంగా కొనసాగింది. కోట్లాది మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు. మంగళవారం ఉదయం తూర్పు తీర రాష్ట్రాల్లో ప్రారంభమైన పోలింగ్ క్రమంగా దేశంలోని ఇతర ప్రాంతాలకు విస్తరించింది. ఈసారి ముందస్తు ఓటింగ్కు కూడా విశేష స్పందన లభించింది. 57 మిలియన్లకు పైగా ఓటర్లు ముందుగానే ఓటేశారు. మరోవైపు కొ రాష్ట్రాల్లో ప్రతికూల వాతావరణం పోలింగ్ నిర్వహణకు సవాలుగా మారింది. భారీ వర్షాలు, వరదలు, ఉరుములు, మెరుపులతో కూడిన రుపానుల హెచ్చరికల నేపథ్యంలో అధికా రులు ప్రత్యామ్నాయం ఏర్పాట్లు చేపట్టారు. న్యూయార్క్, న్యూజెర్సీ, వర్జీనియా, కనెక్టికట్ తదితర రాష్ట్రాల్లో ఉదయం ఆరు గంటల నుంచి ఓటింగ్ మొదలైంది. ఆ తర్వాత మధ్య. పశ్చిమ ప్రాంతాలకు పోలింగ్ విస్తరించింది. కాలిఫోర్నియా, నెవాడా, ఒరెగాన్ వంటి పశ్చిమ తీర రాష్ట్రా ల్లో స్థానిక కాలమానం ప్రకారం ఉదయం పది ణ గంటలకు పోలింగ్ప్రారంభమైంది. హవాయి, అలాస్కా వంటి ప్రాంతాల్లో చివరిగా ఓటింగ్ ప్రక్రియ మొదలైంది. దేశంలోని అన్ని ప్రాంతాల్లో ప్రతికూల వరణం నెలకొంది. ముఖ్యంగా ఫ్లోరిడాలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు తీవ్ర ఇబ్బందులు సృష్టించాయి. పలు ప్రాంతాల్లో వరదనీరు చేరడంతో రహదారులు జలమయమయ్యా యి. కొన్ని పోలింగ్ కేంద్రాలకు చేరుకోవడం కష్టంగా మారింది. దీంతో బ్రెవార్డ్, హైలాండ్స్, ఇండియన్ రివర్, మార్టిన్, ఓకీచోబీ, పామ్ బీచ్, సెయింట్ లూసీ కౌంటీల్లోని 19 పోలింగ్ కేంద్రాలను అధికారులు ఇతర ప్రాంతాలకు తరలించారు. ఏడు కౌంటీల్లో అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. ఓక్లహోమా, ఆర్కాన్సాస్ రాష్ట్రాల్లో ఇప్పటికే తుపానుల ప్రభావం కనిపించింది. ఓక్లహోమా లోని సీమరాన్ కౌంటీలో సుడిగాలి కారణంగా కీస్ కవ్యనిటీ సెంటర్ భవనం దెబ్బతింది. అక్కడ ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని మరోచోటికి మార్చాల్సి వచ్చింది. కొలరాడో, అరిజోనా, ఆటా, న్యూ మెక్సికో రాష్ట్రా ల్లోనూ భారీ వర్షాలు, వరదల ప్రభావం కనిపించింది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు పోలింగ్ కేంద్రాలకు చేరుకోవడం కష్టంగా మారింది. ఉటాలోని శాన్ జువాన్ కౌంటీలో పరదలక రణంగా ం కపోకలు నిలిచిపోయిన ప్రాంతాల ఓటర్లకు ఎల క్ట్రానిక్ విధానంలో బ్యాలెట్లు పంపే వెసులుబాటు కల్పించారు. కొలరాడోలోని కొన్ని ప్రాంతాల్లోనూ ప్రత్యామ్నాయ ఓటింగ్ ఏర్పాట్లు చేశారు.

మొదలైన లెక్కింపు..

భారత కాలమానం ప్రకారం బుధవారం తెల్లవారుజాము నుంచే వివిధ రాష్ట్రాల్లో ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభమైంది. ఉదయం 4.30 గంటల నుంచి తొలి ఫలితాలు వెలువడసాగాయి. తొలుత ఇండియానా, కెంటకీ రాష్ట్రాల్లో ఫలితాలు వస్తాయి. 5.30 గంటలక) జార్జియా, వర్జీనియా రాష్ట్రాల నుంచి తొలి ఫలితాలు వచ్చే అవకాశం ఉంది. ఉదయం 6 గంటలకు నార్త్ కరోలినా, ఒహియో, 6.30 గంటలకు పెన్సిల్వేనియా, ఫ్లోరిడా రాష్ట్రాల ఫలితాలపై ఉత్కంఠ నెలకొననుంది. ఉదయం 7.30 గంటలకు టెక్సాస్, న్యూయార్క్, మిచిగన్ రాష్ట్రాల ఫలితాలు వెలువడే అవకాశం ఉంది. కాలిఫోర్నియా, వాషింగ్టన్ రాష్ట్రాల్లో భారత కాలమానం ప్రకారం ఉదయం 8.30 గంటలకు పోలింగ్ ముగియనుంది. ఆ తర్వాత అక్కడి ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభం కానుంది. బుధవారం మధ్యాహ్నం సమయానికి పలితాలపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. హోరాహోరీ పోటీ నెలకొన్న రాష్ట్రాల్లో పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు, ఓట్ల ధ్రువీకరణ ప్రక్రియ కారణంగా తుది ఫలితాలు వెల్లడికావడానికి మరికొన్ని రోజులు పట్టవచ్చు. ముఖ్యంగా కాలిఫోర్నియా, అరిజోనా, అలాస్కా రాష్ట్రాల్లో పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు ప్రభావం ఫలితాల వెల్లడిపై ఉండనుంది.

తొలిసారి 50 రాష్ట్రాలకు పర్యవేక్షకులు

మొదటిసారిగా అమెరికాలోని మొత్తం 50 రాష్ట్రాలకు ఎన్నికల పర్యవేక్షకులను పంపినట్లు అమెరికా న్యాయ శాఖ వెల్లడించింది. 2022 మధ్యంతర ఎన్నికల సమయంలో 24 రాష్ట్రాలకు మాత్రమే పర్యవేక్షకులను పంపగా, ఈసారి మొదటిసారిగా అమెరికా న్యాయ శాఖ మొత్తం 50 రాష్ట్రాల్లో దాదాపు 1,000 మంది ఎన్నికల పర్యవేక్షకులను రంగంలోకి దించింది.

ఊహించిన దాని కన్నా మెరుగైన ఫలితం : ట్రంప్

ఫాక్స్ ఫ్రెండ్స్ తో ఫోన్ ఇంటర్వ్యూలో ట్రంప్ మరోసారి అలస్కా సినేట్ రేసును పూర్తి మోసంగా అభివర్ణించారు. గత వారం డి న్యూయార్క్ టైమ్స్ లో ప్రచురితమైన ఒక నివేదికను ఆయన ప్ర డెమోక్రటిక్ పార్టీ కలిసి రేసులోకి ప్రవేశించడాని స్తావించారు. డెమోక్రటిక్ అభ్యర్థి మేరే పెల్డోలా ప్రచార బృందం, ప్రవేశించడానికి ఒక స్పాయిలర్ అభ్యర్థిని సిద్ధం చేయడంలో సహాయపడ్డాయని ఆ కథనంలో పేర్కొన్నారు. ఊహించిన దాని కంటే మెరుగైన ఫలితాలను సాధిస్తామన్న ఆ భావాన్ని ట్రంప్ వ్యక్తం చేశారు. నిత్యవసర వస్తువులు, బంధనం, ఆరోగ్య సంరక్షణ ఖర్చులపై ఓటర్లలో ఆందోళనలు కొనసాగుతున్నప్పటికీ, ద్రవ్యోల్బణం సమస్య పరిష్కారమైంది.. అన్నీ సవ్యంగా సాగుతున్నాయని ప్రకటించారు. కాగా, కాలిఫోర్నియాలో వివాదాస్పదమైన వేలాది మెయిల్బన్ బ్యాలెట్లను పక్కన పెట్టాలన్న ట్రంప్ అభ్యర్థనను సుప్రీం కోర్టు తిరస్కరించింది. డెమోక్రటిక్ కాంగ్రెస్ సభ్యురాలు హేలి స్టీవెన్సతన పార్టీ అభ్యర్థి అబ్దుల్ బుల్ ఎల్-సయీద్ పై రిపబ్లికన్ మైక్ రోజర్స్కీకు మద్దతు ప్రకటించడంతో మిచిగాన్ సెనేట్ ఎన్నికల పోరు కుదిపేసింది.

నిరసనల పేరుతో నిరంతరం ఆప్రాంతాన్ని ఆక్రమించలేరు

ఢిల్లీలో గత నెల ఆందోళనలపై సుప్రీం కోర్టు అభ్యంతరం

న్యూఢిల్లీ : నిరసన తెలిపే హక్కు అందరికీ ఉన్నా, ఆ పేరుతో ఏ స్థలాన్నీ నిరవధికంగా ఆక్రమించుకోవడం కుదరదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. నిరసనల కోసం నిర్దేశించిన ప్రాంతాలకు సైతం నిర్దిష్ట కాలపరిమితి ఉండాలని అభిప్రాయపడింది. సీఈసీ జ్ఞానేష్ కుమార్కు వ్యతిరేకంగా అక్టోబరులో ఢిల్లీలో జరిగినఆందోళనలకు సంబంధించిన పిటిషన్లను సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ బాగ్చీ, జస్టిస్ మోహనలతో కూడిన ధర్మాసనం మంగళవారం విచారించింది. "ఒక స్థలాన్ని ఎల్లకాలం ఆక్రమించుకోలేరు. ఇతర నిరసనకారులూ ఉన్నారు. అందరికీ నిరసన హక్కు ఉంది" అని సీజేఐ వ్యాఖ్యానించారు. రైతులు, కార్మికులు, కార్మిక సంఘాలు, నిరాశ్రయులు ఎక్కడికి వెళ్లాలని ఆయన ప్రశ్నించారు. నిరసనలకు ఇచ్చే అనుమతి ఉత్తర్వుల్లో షరతులు స్పష్టంగా ఉండాలని కూడా సూచించారు. నిరసన హక్కు, వ్యాపార హక్కు రెండూ రాజ్యాంగం గుర్తించినవేనని సీజేఐ అన్నారు. ఇక్కడ వ్యాపారమంటే దుకాణాలే కాదని, రోజు కూలీ బతుకు దెరువు కూడా అని గుర్తు చేశారు. అనుమతిని ఇచ్చినా, నిరాకరించినా అందుకు కారణాలతో ఉత్తర్వు ఉండాలని, నిరసనలను పూర్తిగా అడ్డుకోజాలరని ధర్మాసనం తెలిపింది.

రూ.2 వేల కోట్ల నష్టం

ఢిల్లీ వ్యాపార సంఘాల తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. నిరసనల వల్ల రూ.2 వేల కోట్ల ఆదాయ నష్టం వాటిల్లిందని ఆయన పేర్కొన్నారు. రామ్లీలా మైదాన్కు మైలు దూరంలోనే



హోల్సేల్ మార్కెట్లు ఉన్నాయని, కనీసం 50 లక్షల మంది అక్కడ నివసిస్తున్నారని తెలిపారు. నిరసనలు కొనసాగితే దీపావళిఅమ్మకాలూ దెబ్బతింటాయని అన్నారు. రెండు నెలల పాటు నిరసనలు, ధర్నాలు జరగకుండా చూడాలని కోరారు. ఈ పిటిషన్పై కోర్టు నోటీసులు జారీ చేసింది. నిరసనల నిర్వాహకుల వాదన వినకుండా వ్యాపారుల ఫిర్యాదును పూర్తి స్థాయిలో తేల్చలేమని, వారిని ప్రతివాదులుగా చేర్చాలని ఆదేశించింది. అయితే అమ్మకాలు తగ్గడానికి నిరసనలే కారణమని చెప్పగలమా? అని ధర్మాసనం ప్రశ్నించింది. ఆర్థిక పరిస్థితి, రోడ్లపై బారికేడ్లు కూడా ప్రభావం చూపి ఉండవచ్చని, ప్రభుత్వమే దుకాణాలను మూయిస్తే ఏమిటని ప్రశ్నించింది.

పార్లమెంటుకు మార్చ్ కుదరదు: కేంద్రం

జూలైలో కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నిరసనకు ఒక్క రోజే అనుమతి ఇవ్వగా, 17 రోజులు అక్కడే ఉన్నారని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తెలిపారు. అనుమతి లేకుండా పార్లమెంటు వైపు కదిలారని గుర్తు చేశారు. పార్లమెంటు దేశ సార్వభమత్వానికి చిహ్నమని అన్నారు. జంతర్ మంతర్ పబ్లిక్ రోడ్డు అని, దాన్ని నిరవధికంగా ఆక్రమించలేరని వాదించారు. బండ్ పిలుపు ఇచ్చినవారే పర్యవసానాలకు బాధ్యత వహించాలని కోరారు. జంతర్ మంతర్ను తరలించారని, ఇప్పుడు రామ్లీలా మైదాన్ పైనా అభ్యంతరాలు చెబితే ప్రజలు ఎక్కడ నిరసన తెలపాలని పిటిషనర్ల తరఫు న్యాయవాది హరిహరన్ ప్రశ్నించారు. జంతర్ మంతర్లో హింసకు ఢిల్లీ పోలీసులే కారణమని సీనియర్ న్యాయవాది మేనకా గురుస్వామి ఆరోపించారు. సుమారు 7 వేల మందిని నిర్బంధించారని ప్రస్తావించారు. వారిని అక్కడి నుంచి తరలించామే తప్ప నిర్బంధించలేదని మెహతా బదులిచ్చారు

లైంగిక వేధింపుల కేసు 23కు వాయిదా

మహిళా జర్నలిస్టులపై లైంగిక హింస ఆరోపణలపై సిట్ కోరుతూ దాఖలైన పిటిషన్ను సుప్రీంకోర్టు నవంబరు 23కు వాయిదా వేసింది. పిటిషన్లలోని అంశాలను తొమ్మిది విభాగాలుగా గుర్తించి, వాదనల క్రమం, సమయం తెలపాలని పక్షాలను ఆదేశించింది. పూర్తిగా కొత్త అంశాలు ఉంటేనే తాజా పిటిషన్లు నమోదు చేయాలని రిజిస్ట్రీకి సూచించింది. విచారణలో న్యాయవాదులు పరస్పరం అడ్డు తగలడంతో, కోర్టును చేపల మార్కెట్లా మారుస్తున్నారెందుకని సీజేఐ అసహనం వ్యక్తం చేశారు

సర్‌లో పేరు గల్లంతైతే.. ఫారం-6 సమర్పించొచ్చు

ఎన్నికల సంఘం

న్యూఢిల్లీ : ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ముసాయిదా జాబితాలో పేరు గల్లంతైన వారు.. ఫారం-6ను సమర్పించడం ద్వారా తిరిగి ఓటరుగా నమోదు చేసుకోవచ్చని కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) స్పష్టం చేసింది. సర్‌కు ముందు గత ఓటరు జాబితాలో పేరు ఉ ండి, కొత్త జాబితాలో పేరు లేని వారు.. తుది జాబితాలో చోటు పొందేందుకు వీలుగా, ఓటర్లలో ఉన్న గందరగోళానికి తెరదించుతూ ఈసీఐ వివరణ ఇచ్చింది. ఈ మేరకు అన్ని రాష్ట్రాల ముఖ్య ఎన్నికల అధికారులకు లేఖ రాసింది. "ప్రస్తుతం కొనసాగుతున్న సర్ ప్రక్రియలో భాగంగా ఓటర్ల ముసాయిదా జాబితాలో పేరు గల్లంతైన వారు ఫారం-6ను సమర్పించేందుకు వెనుకాడుతున్నారని మా దృష్టికి వచ్చింది. ఎందుకంటే ఫారం-6తోపాటు, మొదటిసారి ఓటరుగా నమోదు చేసుకుంటున్నామన్న ధ్రువీకరణ కూడా ఇవ్వాల్సి ఉండడమే ఈ గందరగోళానికి కారణం. పాత ఓటర్లు ఫారం-6ను సమర్పించినట్టయితే వారిపై ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 31 కింద చర్యలు తీసుకోవడం ఉండదు. కేవలం చట్టవిరుద్ధంగా, తప్పుడు ధ్రువీకరణలు ఇచ్చిన వారే చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది"అని ఈసీఐ స్పష్టం చేసింది.

అగ్నివీర్‌ల సర్వీస్ రెండేళ్లు పెంపు

నాలుగేళ్ల నుంచి ఆరేళ్లకు పెంచే యోచన

న్యూఢిల్లీ : భారత రక్షణ దళాల్లో అమలవుతున్న అగ్నిపథ్ పథకంలో కీలక మార్పులు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది..! 2022లో ప్రారంభమైన ఈ పథకం కింద ఎంపికైన అగ్నివీర్‌ల సర్వీస్ కాలాన్ని పెంచనుంది. అగ్నివీర్‌ల ప్రస్తుత 4 ఏళ్ల సర్వీస్ కాలాన్ని మరో రెండేళ్లు పొడిగించి మొత్తం 6 సంవత్సరాలు చేయాలని యోచిస్తోంది. సర్వీస్ కాలాన్ని పొడిగించడమే కాకుండా.. త్రివిధ దళాల్లో కొనసాగించాల్సిన అగ్నివీర్‌ల సంఖ్యను కూడా పెంచడానికి ఉన్నత స్థాయిలో నిర్ణయం తీసుకుంది. ప్రస్తుత నిబంధనల ప్రకారం అగ్నివీర్‌లుగా ఎంపికైన వారిలో నాలుగేళ్ల తర్వాత 25 శాతం మందిని మాత్రమే శాశ్వత కేడర్‌లోకి తీసుకుంటారు. అయితే త్రివిధ దళాలు ఈ పరిమితిని భారీగా పెంచాలని ప్రతిపాదించాయి. వీటికి సంబంధించిన అధికారిక నిర్ణయాన్ని ఈ నెల 21 లోపు ప్రకటించే అవకాశం ఉందని రక్షణ వర్గాలు తెలిపాయి. ఆర్మీ, వైమానిక దళాలు ఈ పరిమితిని 25 నుంచి 50 శాతానికి పెంచాలని కోరుతుండగా, నేవీలో సాంకేతిక నైపుణ్యం కలిగిన సిబ్బంది అవసరం ఎక్కువగా ఉండడంతో 70న-75న మంది అగ్నివీర్‌లను శాశ్వతంగా కొనసాగించాలని ప్రతిపాదించినట్టు తెలిసింది. నౌకాదళ అగ్నివీర్‌ల మొదటి బ్యాచ్ పదవీ కాలం నవంబరు 21న, వైమానిక దళ అగ్నివీర్‌ల మొదటి బ్యాచ్ పదవీకాలం డిసెంబరు 21తో, సైన్యం మొదటి బ్యాచ్ పదవీకాలం డిసెంబరు 31తో ముగియనుంది. కాబట్టి ఈ లోపే వీటిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. నాలుగేళ్ల కిత్రం ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్‌ల్లో మొదటి విడతలో 24,400మంది అగ్నివీర్‌లు చేరారు. ఈ పథకం మొదలైనప్పటి నుంచి ఇప్పటివరకూ ఈ నాలుగేళ్లలో సైన్యంలో సుమారు 2,70,000మంది, వాయుసేనలో 27,000 మంది, నేవీలో 21,000 మంది అగ్నివీర్‌లుగా నియమితులయ్యారు.

నేపాల్‌లో రెండు హెలికాప్టర్లు ఢీ

చెన్నైకి చెందిన వసంత్‌కుమార్ మృతి

ఇద్దరు పైలట్లు సహా ముగ్గురికి గాయాలు

కాఠ్మాండూ : నేపాల్‌లోని సోలుఖుంబు జిల్లాలో ఎవరెస్టు బేస్‌క్యాంపునకు వెళ్లే మార్గంలో మంగళవారం రెండు హెలికాప్టర్లు పరస్పరం ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఒకరు చనిపోయారు. ఇద్దరు పైలట్లు సహా ముగ్గురు గాయపడ్డారు. మృతుడు వసంత్‌కుమార్(47) చెన్నై నివాసి. గాయపడిన మరో ప్యాసింజర్ శైలేష్ భారత సంతతి వ్యక్తి. న్యూజిలాండ్‌లో నివాసం ఉంటున్నాడు. మంగళవారం ఉదయం 8.11గంటల సమయంలో ఫెరిచే హెలిప్యాడ్ దగ్గర రెండు హెలికాప్టర్లు ల్యాండ్ అవుతుండగా ఈ ప్రమాదం సంభవించింది. ల్యాండింగ్ జోన్ దగ్గర సరైన కమ్యూనికేషన్ లేకపోవడం వల్లే ప్రమాదం జరిగినట్లు భావిస్తున్నారు. రెండు హెలికాప్టర్లలో ఒకటి ఫిష్‌టెయిల్ కంపెనీకి, మరొకటి ఎయిర్ డైనాస్టీకి కంపెనీకి చెందినవి. ఇవి రెండూ నేపాల్‌లోని లూక్లా ఎయిర్‌పోర్టు నుంచి బయల్దేరాయి. ఈ ఎయిర్‌పోర్టును ఎవరెస్టుకు గేట్‌వేగా పేర్కొంటారు. ఇక్కడి నుంచి బయల్దేరిన హెలికాప్టర్లు ఎవరెస్టు బేస్‌క్యాంపు మార్గంలో ఉన్న ఫెరిచే హెలిప్యాడ్ దగ్గర ల్యాండ్ కావడానికి ప్రయత్నించాయి. కాగా, ప్రమాదంలో మరణించిన వసంత్ ఫిష్‌టెయిల్ హెలికాప్టర్‌లో ఉన్నారు.

ఎస్‌బీఐ లాభం రూ.23,038 కోట్లు

న్యూఢిల్లీ: దేశీయ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబరుతో ముగిసిన రెండో త్రైమాసికానికి (క్యూ2) వార్షిక ప్రాతిపదికన 14శాతం వృద్ధితో రూ.23,038 కోట్ల స్టాండ్‌ఎలోన్ నికర లాభాన్ని ప్రకటించింది. క్రితం ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో బ్యాంకు రూ.20,160 కోట్ల లాభాన్ని ఆర్జించింది. సమీక్షా కాలంలో బ్యాంకు మొత్తం ఆదాయం రూ.1,34,979 కోట్ల నుంచి రూ.1,43,796 కోట్లకు పెరిగిందని బ్యాంక్ చైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి తెలిపారు. ఇదే కాలంలో ఆర్జించిన వడ్డీ రూ.1,19,654 కోట్ల నుంచి రూ.1,32,019 కోట్లకు చేరిందన్నారు. కీలక నికర వడ్డీ ఆదాయం 14.69శాతం పెరిగి రూ.49,143 కోట్లకు చేరింది. సెప్టెంబరు చివరినాటికి స్థూల నిరర్థక ఆస్తులు (ఎన్‌పీఏ) 1.39 శాతానికి తగ్గాయి. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలం లో ఇవి 1.73 శాతంగా ఉన్నాయి. అలాగే నికర ఎన్‌పీఏలు 0.42శాతం నుంచి 0.36 శాతానికి తగ్గాయి. ఫలితంగా మొండి పద్దుల కోసం కేటాయింపులు రూ.4,132 కోట్ల నుంచి రూ.2,759 కోట్లకు తగ్గాయి. కన్సాలిడేటెడ్ లాభంలో 20శాతం వృద్ధి: ఏకీకృత ప్రాతిపదికన.. ఎస్‌బీఐ గ్రూప్ సెప్టెంబరుతో ముగిసిన త్రైమాసికానికి 20శాతం వృద్ధితో రూ.25,361 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. క్రితం ఆర్థిక సంవత్సరం సెప్టెంబరు త్రైమాసికంలో ఆర్జించిన లాభం రూ.21,137 కోట్లుగా ఉంది. మ్యూచువల్ ఫండ్ విభాగం, ఎన్ఎస్ఈలో పబ్లిక్ ఇష్యూ ద్వారా వాటా విక్రయంతో వచ్చిన లాభాలు ఇందుకు దోహదపడ్డాయి. మొత్తం ఆదాయం రూ.1,75,898 కోట్ల నుంచి రూ.1,87,756 కోట్లకు పెరిగింది. రిటైల్ రుణాల వృద్ధి లక్ష్యం 14-15శాతం: దేశీయ నికర వడ్డీ మార్జిన్లు (ఎన్ఐఎం) 0.11శాతం పెరిగి 3.11 శాతానికి చేరినందుకు ఎస్‌బీఐ చైర్మన్ సీఎస్ శెట్టి సంతృప్తి వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా బ్యాంకు దీనిని 3శాతం పైనే ఉంచుతుందన్నారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి రుణ, డిపాజిట్ వృద్ధి లక్ష్యాలను వరుసగా 14-15 శాతం, 10-11 శాతంగా కొనసాగిస్తున్నట్టు చెప్పారు. కాగా సూపర్ ఎల్‌నినో ప్రభావం ఆస్తుల నాణ్యతపై కనిపించలేదని, గ్రామీణ వినియోగంపై భవిష్యత్తులో దాని ప్రభావాన్ని గమనించాల్సి ఉంటుందన్నారు. కాగా ఆర్‌బీఐ ఎఫ్‌సీఎన్ఆర్(బీ) రాయితీ స్వాప్ సదుపాయం కింద బ్యాంకు 1,090 కోట్ల డాలర్లు సమీకరించగా.. పథకంలోని లివరేజ్ సదుపాయం కింద 883 కోట్ల డాలర్లు ప్రవాస డిపాజిటర్లకు రుణాలుగా ఇచ్చింది. ఇక సెప్టెంబరు త్రైమాసికంలో దేశీయంగా రిటైల్ రుణాలు 14.54 శాతం వృద్ధి చెందగా.. ఇందులో గృహ రుణాల్లో 11.94 శాతం, దేశీయ కార్పొరేట్ రుణాల్లో 16.12 శాతం వృద్ధి నమోదైంది.

బీఎస్ఎఫ్ జవాన్లపై గ్రామస్థుల దాడి

అగర్తల : త్రిపురలో బీఎస్ఎఫ్ జవాన్లపై గ్రామస్థులు దాడికి తెగబడ్డారు. ఈ ఘటనలో అసిస్టెంట్ కమాండెంట్ సహా ముగ్గురు జవాన్లు గాయపడ్డారు. సెపాహిజాలా జిల్లాలోని అశాబరి సరిహద్దు అవుట్‌పోస్టు సమీపంలో సోమవారం ఈ ఘటన చోటుచేసుకుంది. స్మగ్లింగ్ కార్యకలాపాలకు పాల్పడుతున్నాడనే అనుమానంతో ఓ వ్యక్తిని బీఎస్ఎఫ్ సిబ్బంది అదుపులోకి తీసుకోవడంతో ఆగ్రహించిన గ్రామస్థులు వారిపై దాడికి దిగారు. వాహనాన్ని ధ్వంసం చేయడంతో పాటు జవాన్ల వద్ద ఉన్న ఆయుధాలను లాక్కునేందుకు ప్రయత్నించారు. ఈ ఘటనలో ప్రత్యక్షంగా పాల్గొన్న ముగ్గురు మహిళలు సహా తొమ్మిది మందిని అరెస్టు చేసినట్లు సెపాహిజాలా ఎస్పీ విజయ్ దేబ్‌బర్మా తెలిపారు

ప్రజా దీవెన
సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

సాగర్ రోడ్డు, వెంకటరమణ కాలనీకి లింక్ రోడ్డు నిర్మించాలి

ప్రభుత్వ స్థలం కేటాయించి పనులు వెంటనే ప్రారంభించాలి

నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి



ప్రజా దీవెన, నల్లగొండ టౌన్ : నల్లగొండ పట్టణంలోని పలు కాల నీల ప్రజల రాకపోకల కష్టాలకు తెరదించేందుకు సాగర్ రోడ్డు నుంచి వెంకటరమణ కాలనీ వర కు లింక్ రోడ్డు నిర్మించాలని మా జీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేవలం 100 మీటర్ల మేర రహ దారి నిర్మిస్తే ఐదు కాలనీల ప్రజల కు రవాణా సౌకర్యం మెరుగుప డుతుందని ఆయన స్పష్టం చేశా రు.పట్టణంలోని 9వ డివిజన్ ప రిధిలో కొత్తగా నిర్మిస్తున్న ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నుంచి వెంకటర మణ కాలనీ వరకు లింక్ రోడ్డు ఏ ర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పు డే ఈ రహదారి నిర్మాణానికి అ నుమతులు మంజూరయ్యా య ని, అయినప్పటికీ ఇప్పటివరకు పనులు పూర్తికాకపోవడం విచా రకరమని పేర్కొన్నారు. సాగర్ రోడ్డు నుంచి వెంకటరమ ణ కాలనీ, వసుంధర కాలనీ, ప టేల్ నగర్, సూర్యవంశం కాలనీ, చైతన్యపురి కాలనీలకు నేరుగా అనుసంధాన రహదారి లేకపోవ డంతో స్థానికులు ప్రతిరోజూ రాక పోకల్లో ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని తెలిపారు.

100 మీటర్ల రోడ్డుతో ఐదు కాల నీలకు ప్రయోజనం

ప్రభుత్వం చొరవ తీసుకుని అవ సరమైన 100 మీటర్ల మేర ప్రభు త్వ స్థలాన్ని కేటాయిస్తే లింక్ రో డ్డు నిర్మాణం సులభంగా పూర్తవు తుందని భూపాల్ రెడ్డి అభిప్రా యపడ్డారు. ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకుని అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పం దించాలని, ఎలాంటి జాప్యం లే కుండా నిర్మాణ పనులు ప్రారం భించాలని కోరారు.ఈ కార్య క్రమంలో మాజీ మున్సిపల్ చై ర్మన్ మందడి సైదిరెడ్డి, టౌన్ ప్రెసి డెంట్ భువనగిరి దేవేందర్, 9వ డివిజన్ కార్పొరేటర్ దీప్లా నాయ క్, కార్పొరేటర్లు మారగోని భవాని గణేష్, గోపగోని స్వాతి, రాజశేఖ ర్ గౌడ్, టౌన్ యూత్ వైస్ ప్రెసి డెంట్ వజ్జ శ్రీనివాస్ యాదవ్, మాజీ కౌన్సిలర్ దండంపల్లి సత్త య్య, రావుల శ్రీనివాస్ రెడ్డి తది తర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'మీ టికెట్' యాప్ ప్రారంభం

ఇక క్యూలో నిలబడవలసిన పనిలేదు.. డిప్యూటీ ఆర్ఎం నర్సింహా.



నల్లగొండ : ఆర్టీసీ ప్రయాణికులకు మరింత మెరుగైన, వేగవంతమైన సేవలు అందించేందుకు మీ టికెట్ యాప్ ను తీసుకొచ్చామని నల్గొండ డిప్యూటీ ఆర్ఎం నర్సింహాతెలిపారు.. నల్గొండ బస్టాండ్ ఆవరణలో మీ టికెట్ యాప్ ను డిప్యూటీ ఆర్ ఎం నర్సింహా ప్రారంభించారు. ఈ యాప్ ద్వారా నల్గొండ నుంచి హైదరాబాద్ (దిల్ సుఖ్ నగర్) మార్గంలో ప్రయాణించే ప్రయాణికులు బస్టాండ్ లో క్యూ లైన్లలో నిలబడాల్సిన అవసరం లేకుండా సులభంగా ఆన్ లైన్ లోనే టికెట్ బుక్ చేసుకోవచ్చన్నారు. ప్రయాణికులు బస్సులో లేదా డిపోలో క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి మీ టికెట్ యాప్ ను డౌన్ లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. యాప్ లో ప్రయాణ వివరాలు నమోదు చేసి ఆన్ లైన్ చెల్లింపు పూర్తి చేయగానే డిజిటల్ టికెట్ లభిస్తుందన్నారు. ప్రయాణ సమయంలో ఆ టికెట్ ను డ్రైవర్ కు చూపించి సులభంగా ప్రయాణించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ డిపో మేనేజర్ మేరీ లావణ్య,అసిస్టెంట్ మేనేజర్ ఎం.హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

పల్లా వెంకటరెడ్డి సమక్షంలో సిపిఐ పార్టీలో చేరిన వెల్ది పద్మ



ప్రజా దీవెన,కోదాడ : కోదాడ మున్సిపల్ పరిధిలోని తమ్మర బండ పాలెం గ్రామానికి చెందిన వెల్ది పద్మ మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో సిపిఐ జాతీయ నాయకులు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి సమక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీలో చేరారు ఈ సందర్భంగా హెల్ది పద్మను సిపిఐ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు అనంతరం ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ ఆశయాలకు సిద్ధాంతాలకు కట్టుబడి పని చేయాలని స్థానిక నాయకులతో కలిసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు సిపిఐ లో చేరిన నాటి నుండి పార్టీలో సమషిత స్థానం కల్పిస్తామని పార్టీ బలోపేతానికి కట్టుబడి పార్టీ ఏ పిలుపు ఇచ్చినా పనిచేయాలని తెలిపారు అనంతరం వెల్ది పద్మ మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీలో చేరటం నా అదృష్టమని పార్టీ ఏ పిలుపు ఇచ్చినా బాధ్యతాయుతంగా పనిచేసే పార్టీ బలోపేతానికి నాయకులు అందరితో కలిసి పనిచేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం సిపిఐ రాష్ట్ర నాయకులు బొమ్మగాని ప్రభాకర్, సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు, ఉస్తేల నారాయణరెడ్డి, ధనుంజయ నాయుడు,బద్దం కృష్ణారెడ్డి,కంబాల శ్రీను, మండవ వెంకటేశ్వర్లు,సిపిఐ మండల కార్యదర్శి బత్తినేని హనుమంతరావు,తమ్మర గ్రామ కార్యదర్శి మాతంగి ప్రసాద్, కోదాడ పట్టణ కార్యదర్శి ఎస్కే లతీఫ్

నల్గొండ జిల్లాలో పారిశుద్ధ్యం, పరిశుభ్రత నిర్వహణ తీరు భేష్

జాతీయ మానవ హక్కుల కమిషన్ స్పెషల్ మానిటర్ డాక్టర్ అనిమే ష్ భట్టాచార్య



ప్రజా దీవెన, నల్లగొండ: నల్గొండ జిల్లాలో రక్షిత మంచినీ రు, పారిశుద్ధ్యం, పరిశుభ్రత నిర్వహణ తీరు బాగుందని జాతీ య మానవ హక్కుల కమిషన్ స్పెషల్ మానిటర్ డాక్టర్ అనిమే ష్ భట్టాచార్య అన్నారు.నల్గొండ జిల్లాలో తాగునీరు, పారిశుద్ధ్యం, పరిశుభ్రతల అమలు తీరు అధ్య యనం నిమిత్తం 2 రోజుల జిల్లా పర్యటనలో భాగంగా మంగళవా రం ఆయన నల్గొండ జిల్లా కేంద్రా నికి రాగా, ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద జిల్లా కలెక్టర్ బి. చం ద్రశేఖర్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదన కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, ఆర్డీవో వై. అశోక్ రెడ్డి ,జిల్లా అధికారులు పూల మొక్కలను అందజేసి ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం కలెక్టర్ కా ర్యాలయ సమావేశ మందిరంలో సంబంధి త జిల్లా అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. జిల్లాలో ప్రజలకు అందిస్తున్న రక్షి త మంచినీరు, పాఠశాలలు అం గన్వాడీ కేంద్రాలు, మారుమూల గిరిజన ప్రాంతాలలో తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం , పరిశుభ్ర త, విద్య ,వైద్య సదుపాయాల వివరాలను అడిగి తెలుసుకు న్నారు. ముఖ్యంగా నల్గొండ జి ల్లాలో గతంలో ఫ్లోరైడ్ సమస్య ను ఎదుర్కొన్న ప్రాంతాలు, అక్క డ తీసుకుంటున్న చర్యలను తె లుసుకున్నారు.ఈ సందర్భంగా తాగునీటి పథకాలు, మిషన్ భగీ రథ వచ్చిన తర్వాత ప్రజలకు అందిస్తున్న తాగునీటి సరఫరా వివరాలను మిషన్ భగీరథ ఎస్ ఈ నాగేశ్వరరావు తెలియజే శా రు. పారిశుధ్య ,ఆరోగ్య విషయాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాహుల్ తెలియజేయగా, పాఠశాల విద్య ,విద్యార్థుల సౌక ర్యాలపై జిల్లా విద్యాశాఖ అధికా రి సుశీందర్రావు, అంగన్వాడి కేం ద్రాల నిర్వహణ, తాగునీరు, పి ల్లల ఆరోగ్యం,తదితర అంశాల ను జిల్లా సంక్షేమ అధికారి లావ ణ్యలు తెలియజేశారు. అనంతరం జాతీయ మానవ హ క్కుల కమిషన్ స్పెషల్ మానిటర్ డాక్టర్ అనివేశ్ భట్టాచార్య మా ట్లాడుతూ నల్గొండ జిల్లాలో తా గునీరు ,పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణ బాగుందని, అలాగే పాఠశాల విద్యార్థులకు అందిస్తు న్న వైద్యం, ఆరోగ్యం పారిశుధ్య కార్యక్రమాలను చక్కగా నిర్వహి స్తుండడం పట్ల జిల్లా యంత్రాంగా న్ని, అధికారులను ఆయన అ భినందించారు .మారు మూల గిరిజన ప్రాంతాలతో పాటు, అ న్ని గ్రామాలు, మున్సిపల్ పట్టణ ప్రాంతాలలో ప్రజలకు రక్షిత మం చినీటిని సరఫరా కొనసాగించాల ని, అలాగే ఎల్ నినో పరిస్థితి దృ ష్ట్యా నీటిని వృధా చేయకుండా వినియోగపడేలా చూడాలని తె లిపారు. పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని తరచూ తాగునీటి ట్యాంకులను శుభ్రం చేయాలని, అప్పుడే వి ద్యార్థులకు రక్షిత మంచినీరు అందించిన వారం అవుతారని అన్నారు.ఈ సందర్భంగా అంగ న్వాడీ కేంద్రాలలో ఆర్ఓ ప్లాంట్ల వివరాలను అడిగి తెలుసుకు న్నారు. స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, మిషన్ భగీరథ ఎస్ ఈ నాగేశ్వరరావు, సంబంధిత జిల్లా అధికారులు, త దితరులు రక్షిత మంచినీరు, పా రిశుద్ధ్యం, వైద్య, ఆరోగ్యం, విద్య కు సంబంధించిన విషయాలపై ప వర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వా రా ఎన్ హెచ్ ఆర్ సి స్పెషల్ మానిటర్ కు వివరించారు.

పానగల్ నీటి శుద్ధి కేంద్రం పరిశీలన

నల్లగొండ: నల్గొండజిల్లాలో ప్రజ లకు స్వచ్ఛమైన, సురక్షితమైన తాగునీరు అందించేందుకు చే పడుతున్న నీటి శుద్ధి ప్రక్రియలు, నీటి నాణ్యత పరీక్షల నిర్వహణ పట్ల జాతీయ మానవ హక్కుల కమిషన్ స్పెషల్ మానిటర్ డాక్టర్ అనిమేష్ భట్టాచార్య సంతృప్తి వ్యక్తం చేశారు.మంగళ వారం ఆ యన పానగల్లు ప్రాంతంలో మి. షన్ భగీరథ నీట్ శుద్ధ కేంద్రాన్ని , జిల్లా నీటి నాణ్యత ప్రయోగశాల (ఎన్ఏబీఎల్ ల్యాబ్)ను సంద ర్శించారు.ఈ సందర్భంగా ప్రయో గశాలలో నిర్వహిస్తున్న రసాయ నిక, మైక్రోబయోలాజికల్ పరీక్షల వివరాలను సిబ్బంది ద్వారా అడి గి తెలుసుకున్నారు. పరీక్షలకు సంబంధించిన రిజిస్టర్లను పరి శీలించారు.పాఠశాలలు, అం గ న్వాడీ కేంద్రాల నుంచి సేకరిం చి న నీటి నమూనాల పరీక్షా నివే ది కలను తనిఖీ చేశారు. ప్రయోగ శాలలో పరీక్షలు నిర్వహిస్తున్న వి ధానం, నాణ్యత ప్రమాణాల అ మలుపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పానగల్లోని ఉదయ సముద్రం వద్ద ఉన్న మిషన్ భగీ రథ ఇంటేక్ వెల్, 35 ఎంఎల్డీ నీటి శుద్ధి కేంద్రాన్ని సందర్శించా రు. అక్కడ నీటిని శు ద్ధి చేస్తున్న విధానం, ప్రయోగశాలలో నిర్వ హిస్తున్న పరీక్షలు, నిర్వహణ రి జిస్టర్లు, ప్రజలకు నీటిని సరఫరా చేస్తున్న విధానం గురించి అధి కా రులను అడిగి వివరాలు తెలు సుకున్నారు.నీటి శుద్ధి ప్రక్రియ ను, నాణ్యత పరీక్షలను పరిశీలిం చిన ఆయన ఇక్కడ అమలు చే స్తున్న విధానాలను అభినందిం చారు. ఇదే తరహా నీటి శుద్ధి, నా ణ్యత పర్యవేక్షణ విధానాలను ఇతర రాష్ట్రాల్లో కూడా అమలు చేసేలా చర్యలు తీసుకుంటే మంచిదని అభిప్రాయపడ్డారు. మిషన్ భగీరథ ఎస్.ఈ. నాగేశ్వ రరావు, ఈఈ శాంతకుమారి, ఎఈఈ సంతోష్, ప్రయోగశాల ఇంచార్జీ పి. వీరారెడ్డి (డబ్ల్యూ క్యూఎం కెమిస్ట్), బి. సుజాత (మైక్రోబయాలజిస్ట్), ఎస్. రేణుక (కెమిస్ట్), ప్రశాంతి, సత్యనారా యణ వెంట ఉన్నారు.





జాతీయ మహాసభలను విజయవంతం చేయాలి



ప్రజా దీవెన తుంగతుర్తి: నల్గొండలో ఈనెల 15 నుండి 18 వరకు జరిగే అఖిల భారత రైతు సంఘం (ూ×ఖూ) 36వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం తుంగతుర్తి మండల పరిధిలోని అన్నారం గ్రామంలో మహాసభల ప్రచార కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాల పురిటిగడ్డ అయిన నల్గొండ జిల్లా కేంద్రంలో జరుగుతున్న ఈ మహాసభలు చారిత్రాత్మకమైనవని తెలిపారు. నవంబర్ 15న నిర్వహించే భారీ బహిరంగ సభకు పార్టీలకు అతీతంగా రైతులు, వ్యవసాయ కార్మికులు, అన్ని అనుబంధ సంఘాల ప్రజలు వేలాదిగా తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. రైతాంగ హక్కులు, వ్యవసాయ రంగ పరిరక్షణ కోసం దేశవ్యాప్తంగా సాగిన సమరశీల ఉ ద్యమాల్లో ఏఐకేఎస్ ప్రముఖ పాత్ర పోషిస్తుందని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీ సరిహద్దుల్లో 13 నెలల పాటు సాగిన చారిత్రాత్మక రైతు ఉద్యమంలో కిసాన్ సభ కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. దేశవ్యాప్తంగా 1.58 కోట్లకు పైగా సభ్యత్వంతో అఖిల భారత కిసాన్ సభ ప్రపంచంలోనే అతిపెద్ద రైతాంగ ఉద్యమ సంస్థగా కొనసాగుతుందన్నారు. సామ్రాజ్యవాదం, భూస్వామ్యానికి వ్యతిరేకంగా సాగించిన చారిత్రాత్మక పోరాటాల వారసత్వాన్ని కొనసాగిస్తూ రైతాంగ హక్కుల కోసం నిరంతరం పోరాడుతుందన్నారు.

వ్యవసాయాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే కుట్రలపై రైతులంతా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

అప్పుల ఊబిలో ఉన్న రైతులకు ఏకకాలంలో పూర్తి రుణమాఫీ చేసి, నూతన రుణాలు అందించాలని, వ్యవసాయానికి నాణ్యమైన ఉచిత విద్యుత్ తో పాటు సకాలంలో ఎరువులు, విత్తనాలను సబ్సిడీపై సరఫరా చేయాలని కోరారు. ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన రైతులకు తక్షణమే పంట భీమా, నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతాంగ వ్యతిరేక విధానాలపై చర్చించి, భావి ఉద్యమ కార్యచరణ రూపొందించడానికి ఈ మహాసభలు వేదిక కానున్నాయని నాగార్జున రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, సీపీఎం మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్, రైతు సంఘం జిల్లా నాయకులు పల్లా సుదర్శన్, సీపీఎం గ్రామ కార్యదర్శి పాలబిందెల జానయ్య, పార్టీ సీనియర్ నాయకులు బంధు సోమయ్య, కందుకూరి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

మనిమద్దె పల్లవికి అభినందనల వెల్లువ



కుడకుడ: జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు కుడకుడ గ్రామానికి చెందిన మనిమద్దె పల్లవి ఎంపిక కావడం పట్ల గ్రామస్థులు, క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చిన్న వయసులోనే క్రికెట్‌లో ప్రతిభను చాటుకుని జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం గ్రామానికి గర్వకారణంగా నిలిచిందని పలువురు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పల్లవిని యాదవ పెద్దలు, గ్రామ ప్రముఖులు, కుటుంబ సభ్యులు అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పల్లవి సాధించిన ఈ విజయంతో గ్రామంలో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. ఆమెకు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

భక్తులకు ఐఆర్‌సీటీసీ అదిరిపోయే కానుక

హైదరాబాద్ నుంచి నాలుగు ప్రత్యేక భారత్ గౌరవ్ టూరిస్ట్ రైళ్లు

జ్యోతిర్లింగాలు, అయోధ్య, కాశీ సహా పుణ్యక్షేత్రాల సందర్శనకు అవకాశం

నవంబర్ 10 నుంచి డిసెంబర్ 27 వరకు ప్రత్యేక యాత్రలు

రూ.15,800 నుంచే ప్యాకేజీలు ప్రారంభం

ప్రజా దీవెన, హైదరాబాద్: పుణ్యక్షేత్రాలను సందర్శించాలను కునే భక్తులకు భారతీయ రైల్వే శాఖ శుభవార్త అందించింది. ఆ ధ్యాత్మిక యాత్రలను మరింత సు లభతరం చేసేందుకు ఐఆర్‌సీ టీ సీ (×=జుజ) ఆధ్వర్యంలో ప్రత్యే కంగా రూపొందించిన నాలుగు 'భారత్ గౌరవ్ టూరిస్ట్ రైళ్లను' తె లుగు రాష్ట్రాల ప్రజలకు అందు బాటులోకి తీసుకొస్తోంది. నవం బర్ 10 నుంచి డిసెంబర్ 27వ తేదీ వరకు హైదరాబాద్ కేంద్రం గా ఈ ప్రత్యేక యాత్రలు ప్రారం భం కానున్నాయి.ఈ మేరకు ఐ ఆర్‌సీటీసీ టూరిజం అసిస్టెంట్ మేనేజర్ పి.వి. వెంకటేష్ వివరా లను వెల్లడించారు. దేశంలోని ప్ర ముఖ జ్యోతిర్లింగాలు, శక్తిపీఠా లు, చారిత్రక, ఆధ్యాత్మిక క్షేత్రా. లను ఒకే ప్యాకేజీలో సందర్శించేలా ఈ యాత్రలను రూపొందించినట్లు తెలిపారు.

నాలుగు ప్రత్యేక యాత్రల వివరాలు

1. సప్త జ్యోతిర్లింగ దర్శన్ యాత్ర (SCZBG68)*

నవంబర్ 10 నుంచి 20వ తేదీ వరకు జరిగే ఈ యాత్రలో ఉజ్జ యిని మహాకాళేశ్వర్, ఓంకారే శ్వర్, ద్వారకలో నాగేశ్వర్, సో మనాథ్, పూణేలో భీమశంకర్, నాసిక్‌లో త్రయంబకేశ్వర్, చత్రప తి సంభాజీనగర్‌లో గ్రిష్ణేశ్వర్ జ్యో తిర్లింగాలను దర్శించుకోవచ్చు.

టికెట్ ధరలు:

సాధారణ తరగతి:రూ. 18,000
3 ఏసీ: రూ. 27,400
2 ఏసీ: రూ. 35,500

సికింద్రాబాద్ నుంచి ప్రారంభమ య్యే ఈ రైలు కామారెడ్డి, నిజా మాబాద్, ధర్మాబాద్, ముద్ఖేడ్, నాందేడ్, పూర్ణ మీదుగా ప్రయా ణిస్తుంది.

2. దివ్య దక్షిణ యాత్ర జ్యో తిర్లింగంతో (SCZBG69)*

నవంబర్ 23 నుంచి డిసెంబర్ 1 వరకు జరిగే ఈ యాత్రలో తిరువ ణ్ణామలై, రామేశ్వరం, మధురై, క న్యాకుమారి, చిదంబరం, తిరు చ్చి, తంజావూరు వంటి ప్రసిద్ధ క్షేత్రాలను సందర్శించవచ్చు.

టికెట్ ధరలు:

సాధారణ తరగతి:రూ. 15,800
3 ఏసీ: రూ. 23,200 2 ఏసీ: రూ. 29,600

ఈ రైలు సికింద్రాబాద్ నుంచి చ ర్లపల్లి, జనగాం, కాజీపేట, వరం గల్, మహబూబాబాద్, ఖమ్మం, మధిర, విజయవాడ, తెనాలి, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట మీదుగా సాగుతుంది.

3.అయోధ్య-కాశీ-బైద్యనాథ్ ధామ్ దర్శన్ యాత్ర (SCZB G70)*

డిసెంబర్ 5 నుంచి 14వ తేదీ వ రకు జరిగే ఈ యాత్రలో పూరి, కోణార్క్, బైద్యనాథ్ ధామ్, వా రణాసి, అయోధ్య, ప్రయాగరాజ్ పుణ్యక్షేత్రాలను దర్శించుకునే అవకాశం కల్పించారు.

టికెట్ ధరలు:

సాధారణ తరగతి:రూ. 17,000
3 ఏసీ: రూ. 26,400, 2 ఏసీ: రూ. 34,400

సికింద్రాబాద్ నుంచి ప్రారంభమ య్యే ఈ రైలు చర్లపల్లి, కాజీపేట, వరంగల్, ఖమ్మం, విజయవాడ, గుడివాడ, భీమవరం, తణుకు, నిడదవోలు, రాజమండ్రి, సామ ర్లకోట, తుని, దువ్వాడ, పెందు ర్తి, విజయనగరం మీదుగా ప్ర యాణిస్తుంది.

4. సప్త జ్యోతిర్లింగ దర్శన్ యాత్ర (SCZBG71)*

డిసెంబర్ 17 నుంచి 27వ తేదీ వరకు మరోసారి సప్త జ్యోతిర్లింగ దర్శన్ యాత్రకు అవకాశం కల్పి స్తున్నారు. ఉజ్జయిని, ద్వారక, సోమనాథ్, పూణే, నాసిక్, చత్ర పతి సంభాజీనగర్‌లోని ప్రముఖ జ్యోతిర్లింగాలను దర్శించుకోవ చ్చు.

టికెట్ ధరలు:

సాధారణ తరగతి:రూ. 18,000
3 ఏసీ: రూ. 27,400, 2 ఏసీ: రూ. 35,500

ఈ రైలు సికింద్రాబాద్ నుంచి కా మారెడ్డి, నిజామాబాద్, ధర్మా బాద్, ముద్ఖేడ్, నాందేడ్, పూర్ణ మీదుగా వెళ్తుంది.

యాత్రికులకు పూర్తి సౌకర్యాలు

ప్రయాణికుల సౌకర్యం, భద్రతకు ఐఆర్‌సీటీసీ ప్రత్యేక ఏర్పాట్లు చే సింది. రైలు ప్రయాణంతో పాటు బస్సు రవాణా, హోటల్ వసతి, ఉదయం అల్పాహారం, మధ్యా హ్నం, రాత్రి భోజనాలు, వాటర్ బాటిళ్లు, టూర్ ఎస్కార్ట్ సేవలు, సందర్శనా స్థలాల పర్యటన, ప్ర యాణ బీమా ప్యాకేజీలో భాగం గా అందించనున్నారు.రైల్వే స్టేష న్ నుంచి దేవాలయాల కు రవా ణా కూడా ఉచితంగా కల్పిం చ నున్నారు. ప్రతి కోచ్‌కు ఒక సె క్యూరిటీ గార్డుతో పాటు రైలులో సీసీ కెమెరాల ద్వారా భద్రతా ప ర్యవేక్షణ ఉంటుందని వెంకటే ష్ తెలిపారు.

విమాన ప్రయాణంతోనూ ప్రత్యేక టూర్ ప్యాకేజీలు

సీతాకాలాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ నుంచి దేశీయ, అం తర్జాతీయ విమాన పర్యాటక ప్యాకేజీలను కూడా ఐఆర్‌సీటీసీ అందుబాటులోకి తీసుకొచ్చింది.

దేశీయ విమాన ప్యాకేజీలు:

కాశ్మీర్: 5 రాత్రులు / 6 రోజు లు, డిసెంబర్ 31, రూ. 41,120
అండమాన్: 5 రాత్రులు / 6 రో జులు, డిసెంబర్ 2,రూ. 67, 750
ఛత్తీస్‌గఢ్: 4 రాత్రులు / 5 రో జులు, డిసెంబర్ 2,రూ. 34,800
ఒడిశా: 4 రాత్రులు / 5 రోజు లు, డిసెంబర్ 3 – – రూ. 34,050
తమిళనాడు: 6 రాత్రులు / 7 రోజులు,ఫిబ్రవరి 7, రూ. 41,450

అంతర్జాతీయ విమాన ప్యాకే జీ

శ్రీలంక రామాయణ యాత్రతో పా టు శంకరి దేవి శక్తిపీఠం సందర్శ నకు ప్రత్యేక ప్యాకేజీ రూపొందిం చారు. 5 రాత్రులు, 6 రోజుల ఈ యాత్ర డిసెంబర్ 14న ప్రారంభం కానుంది. టికెట్ ధర రూ. 84,10 0గా నిర్ణయించారు.

ఎల్‌టీసీ సదుపాయం కూడా!

భారత్ గౌరవ్ రైలు యాత్రలతో పాటు దేశీయ విమాన ప్యాకేజీల కు కూడా ఎల్‌టీసీ (LTC) వర్తి స్తుందని ఐఆర్‌సీటీసీ వెల్లడించిం ది.

బుకింగ్, పూర్తి వివరాలకు సంప్ర దించండి

ప్రత్యేక యాత్రల్లో పాల్గొనాలను కునే వారు టికెట్లు, బుకింగ్ వివ రాల కోసం కింది నంబర్లను సంప్ర దించవచ్చని తెలిపారు. 97013 60701, 9281030744,9281030734,9281030727, 9281030759 లతో పాటు వెబ్‌సైట్: *www.irctc tourism.com (http://www. irctctourism.com) లో సంప్రదించవచ్చని వెల్లడించారు.

విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణను విస్తరించాలి

ఐటీ టవర్‌లో స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులు మరింత పెంచాలి

నల్లగొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



ప్రజా దీవెన, నల్లగొండ: దేశ నవనిర్మాణంలో నైపుణ్యం కలిగిన యువత కీలక పాత్ర పోషిస్తారని, విద్యార్థుల్లో ఉ ద్యోగ, ఉపాధి అవకాశాలకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులను మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం ఆయన నల్గొండ పట్టణంలోని ఐటీ టవర్‌ను ఆకస్మికంగా సందర్శించి అక్కడ నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాలను, కంపెనీల పనితీరును పరిశీలించారు. తొలుత భవనంలోని పీఎం విశ్వకర్మ శిక్షణ కేంద్రాన్ని సందర్శించి, ఇప్పటివరకు ఎంతమందికి శిక్షణ అందించారు? ప్రస్తుతం ఎంతమంది విద్యార్థులు శిక్షణ పొందుతున్నారని? నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు సుమారు 500 మందికి శిక్షణ అందించినట్లు నిర్వాహకులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం, నాగార్జున కళాశాల, ఇతర డిగ్రీ కళాశాలలకు చెందిన విద్యార్థులకు పెద్ద సంఖ్యలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించాలని చెప్పారు. విద్యార్థులకు ప్రస్తుత పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ ఇచ్చి, ఉద్యోగ, స్వయం ఉపాధి అవకాశాలు పొందేలా ప్రోత్సహించాలని అన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సుల శిక్షణ పొందే విద్యార్థుల సంఖ్యను పెంచాలని ఆదేశించారు. అనంతరం ఐటీ టవర్ మేనేజర్ ఎన్. ప్రకాశ్ తో మాట్లాడుతూ ఐటీ టవర్‌లో ఎన్ని కంపెనీలు పనిచేస్తున్నాయి? వాటి నిర్వహణకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. సుమారు వెయ్యి కంపెనీలు ఉన్నట్లు మేనేజర్ వివరించగా, నిర్వహణ ఖర్చులు చెల్లించని సంస్థల నుంచి తప్పనిసరిగా మెయింటెనెన్స్ ఛార్జీలు వసూలు చేయాలని కలెక్టర్ సూచించారు. తదుపరి విజువల్ ఎఫెక్ట్స్, వీడియో ఎడిటింగ్ తరగతులను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న శిక్షణను పరిశీలించారు. ఎంతమంది విద్యార్థులు శిక్షణ పొందుతున్నారు? ఏఐ టూల్స్‌ను ఏ విధంగా వినియోగిస్తున్నారనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా విద్యార్థులకు నాణ్యమైన శిక్షణ అందించాలని, ఐటీ టవర్‌లోని సంస్థలు నిబంధ నల ప్రకారం నిర్వహణ ఖర్చులు తప్పనిసరిగా చెల్లించాలని కలె క్టర్ స్పష్టం చేశారు. ఐటీ టవర్ డిప్యూటీ జోనల్ మేనేజర్ ఎన్. ప్రకాశం, ఇతర కంపెనీ అధికా రులు కలెక్టర్ వెంట ఉన్నారు.



50 ఏళ్లు నిండిన గొర్రెల కాపరులకు రూ.5 వేల పెన్షన్ ఇవ్వాలి

జిఎంపిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బొల్లం అశోక్



ప్రజా దీవెన తుంగతుర్తి : 50సంవత్సరాలు నిండిన గొర్రెల కాపరులకు ఇతర వృత్తిదారుల మాదిరిగానే నెలకు రూ. 5 వేల పెన్షన్ ఇవ్వాలని గొర్రెలు మేకల పెంపకందారుల సంఘం (జిఎంపిఎస్) రాష్ట్ర సహాయ కార్యదర్శి బొల్లం అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం తుంగతుర్తి మండల కేంద్రంలో జిఎంపిఎస్ మండల అధ్యక్షులు వీరబోయిన రాములు అధ్యక్షతన గొర్రెలు మేకల పెంపకందారుల స్థితిగతులపై సర్వే నిర్వహించారు. జిఎంపిఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గ్రామంలో గొర్రెల కాపరుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర సహాయ కార్యదర్శి బొల్లం అశోక్, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య మాట్లాడుతూ... కరువు పరిస్థితుల్లో గొర్రెలు, మేకలకు మేత, నీరు సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, పెంపకందారులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఎన్నో కష్టాలు పడి గొర్రెలు మేపినా సరైన ప్రభుత్వ వైద్యం అందక ప్రైవేట్ వైద్యం కోసం వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. రోజూ పదుల కిలోమీటర్లు నడవాల్సి రావడంతో మోకాళ్ల నొప్పులు వచ్చి చిన్న వయసులోనే గొర్రెలు మేపలేని స్థితికి వస్తున్నారని తెలిపారు. కాబట్టి 50 ఏళ్లు నిండిన గొర్రెల పెంపకందారులందరికీ రూ. 5 వేల వృత్తిదారుల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టిలో ఉంచుకుని పరిష్కరించాలని, లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గొర్రెల పెంపకందారులందరినీ కలుపుకుని ఆందోళన పోరాటాలకు సిద్ధమవుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ల ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ మండల కార్యదర్శి బొమ్మరబోయిన శ్రీనివాస్, కొమ్మ లింగయ్య, మట్టపల్లి శ్రీను, ఉప్పల లింగయ్య, నాగమల్లు బిక్షం, నరసయ్య, భిక్షం బోయిన మల్లయ్య, నాగరాజు, తోడేటి కొమురయ్య, బొడ్డు ముత్తయ్య, నాలబాల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

జాగ్రత్తలు పాటించి ఎల్‌నినోను ఎదుర్కొందాం

సాంస్కృతిక సారథి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్, టీం లీడర్ ఘంటా బిక్షపతి



ప్రజా దీవెన, తుంగతుర్తి: జిల్లా కలెక్టర్, సమాచార పౌరసరఫరాల శాఖ ఆదేశాల మేరకు సూర్యాపేట జిల్లా మద్దిరాల మండల కేంద్రంలో మంగళవారం సాంస్కృతిక కళాబృందం ఎల్ నినోపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక సారథి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్, టీం లీడర్ ఘంటా బిక్షపతి మాట్లాడుతూ... ప్రస్తుతం ఎల్ నినో ప్రభావం తీవ్రంగా ఉందని అన్నారు. వర్షాలు తగ్గడం మరియు నీటి కొరత కారణంగా రాష్ట్రంలో రైతులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఎల్ నినో ప్రభావంతో రాష్ట్రంలో 300 కి పైగా కరువు మండలాలు ఏర్పడ్డాయని రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించిందని పేర్కొన్నారు. నీటి కొరత, విద్యుత్ సమస్యల వల్ల ఖరీఫ్ పంటలు ఎండిపోతున్నాయని, నీటి ఎద్దడి వల్ల వరితో పాటు చెరుకు వంటి పంటల సాగు కూడా గణనీయంగా తగ్గిపోయిందని వివరించారు. ఎల్ నినో ప్రభావం వచ్చే ఏడాది 2027 వరకు కొనసాగే అవకాశం ఉందని ప్రభుత్వం ముందస్తు హెచ్చరికలు జారీ చేసిందని అన్నారు. ప్రజలందరూ నీటిని పొదుపుగా వాడాలని, ఈ విపత్తును ఎదుర్కోవడానికి జాగ్రత్తలు పాటించాలని సాంస్కృతిక సారథి కళాబృందం ద్వారా ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ఎం. స్వామి, సాంస్కృతిక సారథి కళాబృందం సభ్యులు గడ్డం ఉదయ్, పల్లెల రాము, పల్లెల లక్ష్మణ్, పాక ఉపేందర్, మద్దిరాల మంజుల, కుందమల్ల నాగలక్ష్మి, ములకలపల్లి మల్లమ్మ, నెమ్మాది స్రవంతి, గ్రామ ప్రజలు, గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

6 నుంచి మాదారం కాటన్ మిల్ లో సీసీఐ పత్తి కొనుగోలు ప్రారంభం



శాలిగౌరారం : శాలిగౌరారం మండలం మాదారంలోని టీఆర్ఆర్ కాటన్ మిల్ లో సీసీఐ పత్తి కొనుగోలు ప్రక్రియను నవంబర్ 6వ తేదీ నుండి ప్రారంభిస్తున్నట్లు శాలిగౌరారం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి చీనానాయక్ తెలిపారు. రైతులు ముందుగా స్లాట్ బుకింగ్ చేసుకొని పత్తిని తీసుకురావాలని, ఒకవేళ స్లాట్ బుకింగ్ చేసుకోకపోయినా మిల్ వద్దకు వచ్చిన తర్వాత స్పాట్ లోనే బుకింగ్ చేసి పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వ మద్దతు ధరకు పత్తిని విక్రయించుకోవాలనుకునే రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

యాదగిరిగుట్టలోని లాడ్జీలపై పోలీసుల ఆకస్మిక దాడులు

యాదగిరిగుట్ట : ప్రసిద్ధ పుణ్యక్షేత్రానికి నిలయమైన యాదగిరిగుట్ట పట్టణంలోని పలు ప్రైవేట్ లాడ్జిలపై పోలీసులు మంగళవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. స్థానిక సీఐ భాస్కర్ నేతృత్వంలో ఎస్ఐలు యాదయ్య, ప్రసాద్, పోలీస్ సిబ్బంది బృందాలుగా ఏర్పడి పట్టణ పరిధిలోని వివిధ లాడ్జిలలో విస్తృతంగా సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా లాడ్జీలలోని రిజిస్టర్లు, గదుల్లో బస చేసిన వారి గుర్తింపు కార్డులు, సీసీటీవీ కెమెరాల పనితీరు, రికార్డింగ్ బ్యాకప్‌లను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం లాడ్జి యజమానులతో మాట్లాడిన సీఐ భాస్కర్.. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. లాడ్జీలలో గదులు అద్దెకు ఇచ్చే సమయంలో కస్టమర్ల నుంచి ప్రభుత్వం జారీ చేసిన గుర్తింపు కార్డు జిరాక్స్ కాపీలను తప్పనిసరిగా సేకరించి, రిజిస్టర్లలో వారి వివరాలు నమోదు చేయాలని సూచించారు.

2028లో మునుగోడు గడ్డపై బీసీ ఎమ్మెల్యే విజయం ఖాయం!





అగ్రకుల రాజకీయ ఆధిపత్యా నికి చరమగీతం పాడుతాం

మీ ఓట్లు వద్దు.. మీ స్నేహం వద్దు.. బీసీలకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు"

మునుగోడు వేదికగా తీన్మార్ మల్లన్న సంచలన వ్యాఖ్యలు

ప్రజా దీవెన, మునుగోడు: మునుగోడు రాజకీయాల్లో బీసీ రాజ్యాధికార నినాదం మరోసారి గట్టిగా వినిపించింది. 2028 అసెంబ్లీ ఎన్నికల్లో మునుగోడు నియోజకవర్గం నుంచి బీసీ అభ్యర్థి ఎమ్మెల్యేగా గెలవడం ఖాయమని తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ) అధినేత తీన్మార్ మల్లన్న ధీమా వ్యక్తం చేశారు. బీసీలకు రాజకీయ అధికారం దక్కేవరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. బీసీ రాజ్యాధికార యాత్రలో భాగంగా 41వ రోజు నల్లగొండ నుంచి మునుగోడుకు చేరుకున్న ఆయన స్థానిక కేంద్రంలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో అధికార, ప్రతిపక్ష పార్టీలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. మునుగోడు రాష్ట్రంలో అత్యంత పేద నియోజకవర్గాల్లో ఒకటని, ఇక్కడి నుంచి గెలిచిన నాయకులు మాత్రం కోట్లకు పడగలెత్తుతున్నారని మల్లన్న విమర్శించారు. తెలంగాణ ఉద్యమంలో బీసీ యువత ప్రాణత్యాగాలు చేస్తే, ఉద్యమ ఫలితంగా పదవులు, అధికారాలు, ఆస్తులు అనుభవించింది మాత్రం కొన్ని ఆధిపత్య వర్గాల నాయకులేనని ఆరోపించారు. కోమటిరెడ్డి సోదరుల రాజకీయ వైఖరిని ప్రశ్నిస్తూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. బీసీ వర్గాల ఓట్లతో అధికారంలోకి వచ్చి అదే వర్గాలకు అన్యాయం చేయడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంలో బీసీల సత్తా చాటాలి

వరంగల్–ఖమ్మం–నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రస్తావించిన మల్లన్న, తెలంగాణ రాజ్యాధికార పార్టీ తరఫున ఉపాధ్యాయుడు పాలకూరి అశోక్‌ను అభ్యర్థిగా ప్రకటించారు. బీసీల ఐక్యత కోసం తన ఎమ్మెల్సీ స్థానాన్ని సైతం త్యాగం చేసి అశోక్‌కు అవకాశం కల్పించానని తెలిపారు. పట్టభద్రుల నియోజకవర్గంలో బీసీ ఓటర్లే అధికంగా ఉన్నారని, ఆ బలాన్ని రాజకీయ శక్తిగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు.రాష్ట్రంలో జనాభా ప్రాతిపదికన రాజకీయ ప్రాతినిధ్యం దక్కడం లేదని మల్లన్న ఆరోపించారు. తన ప్రసంగంలో కులాల వారీగా ఎమ్మెల్యేల సంఖ్య, జనాభా వివరాలను ప్రస్తావిస్తూ బీసీలకు తగిన రాజకీయ అవకాశాలు కల్పించడం లేదని విమర్శించారు. రెండు కోట్లకు పైగా జనాభా ఉన్న బీసీలు చిన్నస్థాయి రాజకీయ పదవుల కోసం కూడా పార్టీల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ నాయకులంతా ఐక్యంగా నిలిస్తే రాష్ట్ర రాజకీయాల దిశను మార్చగలరని పేర్కొన్నారు.

పథకాల పంపిణీలో వివక్ష.. లెక్కలతో ప్రభుత్వంపై ప్రశ్నలు

రైతుబంధు, ఉచిత విద్యుత్, సబ్సిడీలు, రైతుబీమా వంటి పథకాల ద్వారా వివిధ సామాజిక వర్గాలకు అందుతున్న ప్రయోజనాల్లో తీవ్ర వ్యత్యాసం ఉందని మల్లన్న ఆరోపించారు. భూముల పంపిణీ నుంచి ప్రభుత్వ పథకాల లబ్ధి వరకు బీసీలకు అన్యాయం జరుగుతోందని పేర్కొన్నారు. రెడ్డి, యాదవ, ముదిరాజ్, గౌడ కుటుంబాలకు అందుతున్న



ప్రయోజనాలపై గణాంకాలను ప్రస్తావిస్తూ సామాజిక న్యాయం ఎక్కడుందని ప్రశ్నించారు.

EWS రిజర్వేషన్లపై పోరాటం.. 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి

EWS రిజర్వేషన్ల వల్ల బీసీ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు తగ్గుతున్నాయని మల్లన్న ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్‌లో ఇచ్చిన 42 శాతం బీసీ రిజర్వేషన్ల హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీలకు న్యాయం జరిగేలా జుడీషియల్ రిజర్వేషన్లను రద్దు చేయాలనే డిమాండ్‌తో పోరాటం కొనసాగిస్తానని ప్రకటించారు.

రూ.60 వేల కోట్ల బీసీ నిధులు ఏమయ్యాయి?

బీసీల అభివృద్ధి కోసం మూడేళ్లలో ఖర్చు చేయాల్సిన సుమారు రూ. 60 వేల కోట్ల నిధుల్లో ప్రభుత్వం కేవలం రూ. 2 వేల కోట్లే ఖర్చు చేసిందని మల్లన్న ఆరోపించారు. అసెంబ్లీ ప్రశ్నోత్తరాల వివరాలను ప్రస్తావిస్తూ స్కాలర్‌షిప్‌లు, స్టడీ సర్కిళ్లు, చేనేత కార్మికులు, గీత కార్మికులు, కల్యాణలక్ష్మి తదితర పథకాలకు కేటాయించిన నిధులు పూర్తిస్థాయిలో ఖర్చు చేయలేదని విమర్శించారు. బీసీల సంక్షేమానికి కేటాయించిన నిధులు ఎక్కడికి వెళ్లాయో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

మునుగోడులో బీసీ ఓట్లే కీలకం.. 2028లో కొత్త రాజకీయ చరిత్ర

మునుగోడు నియోజకవర్గంలో మొత్తం 2,52,699 ఓట్లు ఉండగా, అందులో బీసీల ఓట్లు సుమారు 1.37 లక్షలు ఉన్నాయని మల్లన్న పేర్కొన్నారు. ఈ సంఖ్యాబలాన్ని రాజకీయ అధికారంగా మలుచుకోవాలని పిలుపునిచ్చారు. బీసీల కోసం తెలంగాణ రాజ్యాధికార పార్టీ 'కత్తెర' గుర్తుతో ప్రజల్లోకి వచ్చిందని, ఆ గుర్తు బీసీల రాజకీయ చైతన్యానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. 2028 ఎన్నికల్లో మునుగోడు నుంచి బీసీ ఎమ్మెల్యేను గెలిపించుకోవడమే లక్ష్యమని ప్రకటించారు.

ప్రజల మధ్యకు పాదయాత్ర.. వృత్తిదారుల సమస్యలపై ఆరా

అంతకుముందు 41వ రోజు బీసీ రాజ్యాధికార యాత్రలో భాగంగా నల్లగొండ నుంచి మునుగోడు వైపు పాదయాత్ర సాగించారు. మార్గమధ్యంలో విద్యార్థులు, మేదరి వృత్తిదారులు, ఇస్త్రీ దుకాణాల నిర్వాహకులు, అరటిపండ్ల వ్యాపారులు, రైతులు, చిరు వ్యాపారులతో ముచ్చటించి వారి సమస్యలను తెలుసుకున్నారు. హౌసింగ్ బోర్డు వద్ద అరటిపండ్ల వ్యాపారులు మల్లయ్య, వెంకటమ్మలను కలిసి వారి జీవనోపాధి పరిస్థితులను అడిగి తెలుసుకుని అరటిపండ్లు కొనుగోలు చేశారు. గుర్రంపోడుకు చెందిన బొడ్డు సతీష్ తనకు ఇల్లు మంజూరు విషయంలో ఎదురవుతున్న ఇబ్బందులను మల్లన్న దృష్టికి తీసుకువచ్చారు. కంచనపల్లి గ్రామంలో బీసీ మహిళ సంధ్య నేతృత్వంలో గ్రామస్తులు హారతులతో ఘనస్వాగతం పలికారు. యువకులు పెద్ద సంఖ్యలో పాదయాత్రకు సంఘీభావం తెలిపారు. అనంతరం బంగారు మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి రైతులతో వ్యవసాయ సమస్యలపై చర్చించారు.

టీడీపీకి 40 ఏళ్ల అనుబంధానికి ముగింపు.. టీఆర్పీలో చేరిన ఆవుల వెంకటేష్

బీసీ రాజ్యాధికార యాత్రలో రాజకీయ చేరికలు కూడా కొనసాగుతున్నాయి. నల్లగొండ జిల్లా నర్సంపట్ల గ్రామానికి చెందిన రైతు ఆవుల వెంకటేష్ నాలుగు దశాబ్దాల టీడీపీ అనుబంధానికి స్వస్తి పలికి తీన్మార్ మల్లన్న సమక్షంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరారు. దోమలపల్లి మార్గంలో పాదయాత్రను కలుసుకున్న ఆయనకు మల్లన్న పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీఆర్పీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు వైద్యం వెంకటేశ్వర్లు, మునుగోడు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ సతీష్ బాబు, జాతీయ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ పూజిత, కరీంనగర్ జిల్లా అధ్యక్షురాలు అరుణ, పార్టీ నాయకులు కంటాల యాదగిరి, శేఖర్, రాణి, గొల్లకురుమ సంఘాల నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.మునుగోడు రాజకీయాల్లో బీసీ రాజ్యాధికార నినాదం ఇప్పుడు ప్రధాన చర్చగా మారింది. 2028 ఎన్నికలే లక్ష్యంగా తీన్మార్ మల్లన్న సాగిస్తున్న పాదయాత్ర, బీసీ ఓటర్లను ఏ మేరకు సంఘటితం చేస్తుందన్నది రానున్న రోజుల్లో ఆసక్తికరంగా మారనుంది.







మూసీ పనులకు 'మార్కుల' పరీక్ష

తక్కువ ధర కోట్ చేసినంతనే కాంట్రాక్టు దక్కదు..

ఏడీబీ కొత్త నిబంధనతో టెండర్లలో ఎంపీసీ విధానం

హైదరాబాద్, నవంబరు 3 : మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి ప్రాజెక్టు తొలిదశ పనులు దక్కించుకోవాలంటే కాంట్రాక్టు సంస్థలు తక్కువ ధర కోట్ చేస్తే సరిపోదు. పనిని ఎలా చేస్తారన్న దానికి వచ్చే మార్కులూ అంతే కీలకం కానున్నాయి. ప్రాజెక్టుకు ఆసియా అభివృద్ధి బ్యాంకు(ఏడీబీ) రుణం ప్రతిపాదించిన నేపథ్యంలో, ఆ బ్యాంకు మార్గదర్శకాల మేరకు మూసీ రివర్ ఫ్రంట్ డెవల్‌పమెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎంఆర్‌డీసీఎల్) మెరిట్ పాయింట్ క్రైటీరియా(ఎంపీసీ) విధానంలో టెండర్లు పిలిచింది. హిమాయత్‌సాగర్ నుంచి బాపూఘాట్ వరకు జోన్–1ఏ, ఉస్మాన్‌సాగర్ నుంచి బాపూఘాట్ వరకు జోన్–1బీగా విభజించి రెండు ప్యాకేజీల్లో పనులు చేపట్టనుంది. బిడ్ల దాఖలుకు ఈ నెల 27న సాయంత్రం 5 గంటల వరకు గడువు ఇచ్చింది.

అత్యధిక మార్కులొస్తేనే పనులు

ఏడీబీ నిధులతో చేపట్టే పనుల్లో ఈ ఏడాది కీలక మార్పు వచ్చింది. 2026 జనవరి 1 నుంచి అంతర్జాతీయంగా ప్రకటించే పనులకు ఎంపీసీ తప్పనిసరి అయింది. ఈ విధానం అత్యల్ప మూల్యాంకన బిడ్ పద్ధతి స్థానంలో వచ్చింది. జోన్–1ఏ టెండర్‌లో సాంకేతిక ప్రతిపాదనలకు 50 శాతం, ఆరిథక బిడ్‌కు 50 శాతం వెయిటేజీ నిర్ణయించారు. ముందుగా సాంకేతిక ప్రతిపాదనలకు స్కోరు వేసి, తర్వాత రెండింటి స్కోర్లను కలుపుతారు. ఉమ్మడి స్కోరు ఎక్కువ వచ్చిన బిడ్‌నే అత్యంత ప్రయోజనకరమైనదిగా గుర్తిస్తారు. ఏడీబీ నిబంధనల ప్రకారం పని విలువ, ప్రొక్యూర్‌మెంట్ రిస్క్ ఆధారంగా సాంకేతిక అంశాలకు కనీస వెయిటేజీ ఉంటుంది. అధిక రిస్క్, అధిక విలువ గల పనులకు 50 శాతం, అధిక రిస్క్, తక్కువ విలువ గల పనులకు 60 శాతం, తక్కువ లేదా మధ్యస్థ రిస్క్ ఉండి అధిక విలువ గల పనులకు 10 శాతం, తక్కువ విలువ గల పనులకు 20 శాతం కనీస వెయిటేజీ ఇవ్వాలి. కోటి డాలర్లకు మించిన పనులను అధిక విలువ గలవిగా పరిగణిస్తారు. సైట్ నిర్వహణ, పనుల షెడ్యూలు, నిర్మాణ పద్ధతి, ఆరోగ్యం–భద్రత, నాణ్యత నిర్వహణ, పర్యావరణం, స్థానిక భాగస్వామ్యం వంటివి సాంకేతిక ప్రమాణాలకు ఏడీబీ ఇచ్చిన నమూనాలు. అయితే, ప్రమాణాలను రూపొందించే బాధ్యత రుణం తీసుకునే పక్షానిదే. వెయిటేజీలను బిడ్డింగ్ పత్రాల్లో ప్రకటించాలి. అంతర్జాతీయంగా ప్రకటించే పనుల్లో మొత్తం పని దినాల్లో కనీసం సగం స్థానిక కార్మికులతో చేయించాలన్న నిబంధన కూడా ఉంది. స్థానిక ఉపాధి, నైపుణ్యాభివృద్ధికి 15 శాతం వరకు సాంకేతిక మార్కులు కేటాయించవచ్చు. బిడ్లకు ముందస్తు అర్హత దశ లేకపోయినా జోన్–1ఏ ప్రమాణాలు కఠినంగానే ఉన్నాయి. ఒంటరిగా బిడ్ వేసే సంస్థకు గత ఐదేళ్లలో సగటు వార్షిక నిర్మాణ టర్నోవర్ రూ.1,725 కోట్లు ఉండాలి. జాయింట్ వెంచర్ అయితే ప్రతి భాగస్వామికి రూ.430 కోట్లు, ఒక భాగస్వామికి రూ.690 కోట్లు ఉండాలి. గత పదేళ్లలో కనీసం రూ.1150 కోట్ల విలువైన ఒక పని లేదా రూ.950 కోట్ల చొప్పున రెండు పనులు పూర్తి చేసి ఉండాలి. కనీసం 2.5 కి.మీ. నది లేదా కాలువ అభివృద్ధి పనులు, 4 కి.మీ. నాలుగు వరుసల రహదారి, 800 మీటర్ల వంతెన పనుల అనుభవం కూడా ప్రమాణాల్లో ఉన్నాయి. బిడ్ సెక్యూరిటీగా రూ.23కోట్ల బ్యాంకు గ్యారంటీ ఇవ్వాలి. జోన్–1ఏలో చైనేజీ 1+320 మీటర్ల నుంచి 8o850 మీటర్ల వరకు సుమారు 7.53 కి.మీ. మేర పనులు చేపడతారు. నదీ ప్రవాహాన్ని క్రమబద్ధీకరించడం, పేరుకుపోయిన వ్యర్థాలు, పూడిక తొలగింపు, వరద నియంత్రణ పనులు ఇందులో ప్రధానమైనవి. నది ఒడ్డు కోతకు గురి కాకుండా రిటైనింగ్ వాల్స్, ఇరువైపులా కట్టలు, రహదారులు, వంతెనలు నిర్మిస్తారు. యుటిలిటీ కారిడార్, స్టార్మ్ వాటర్ డ్రైన్లు, కల్వర్టులు, మురుగునీటిని తరలించే ట్రంక్ సీవర్ మెయిన్స్, నీటి నిల్వ, మట్టం నియంత్రణకు రబ్బర్ డ్యామ్‌లు కూడా నిర్మిస్తారు. జోన్–1బీలో చైనేజీ 0o690 మీటర్ల నుంచి 12o212 మీటర్ల వరకు సుమారు 11.522 కి.మీ. మేర ఇవే తరహా పనులు చేపడతారు. ఔటర్ రింగ్ రోడ్డు మీదుగా ఐకానిక్ కేబుల్ స్టేడ్ బ్రిడ్జి ఈ జోన్‌లో ప్రత్యేక ఆకర్షణ కానుంది. రెండు జోన్ల పనులనూ ఈపీసీ టర్న్‌కీ విధానంలో చేపడతారు. నిర్మాణం పూర్తయ్యాక ఐదేళ్ల నిర్వహణ బాధ్యత కూడా కాంట్రాక్టు సంస్థలదే.

తొలిదశకు రూ.7345.12 కోట్లు

తొలిదశ పనులకు ప్రభుత్వం జూలై 9న రూ.7345.12 కోట్లకు పరిపాలనా అనుమతి ఇచ్చింది. భూసేకరణ వ్యయం ఇందులో లేదు. ఇందులో రూ.4500కోట్లు ఏడీబీ రుణంగా ప్రతిపాదించగా, మిగిలిన రూ.2845.12 కోట్లు హెచ్‌ఎండీఏ, టీజీఐఐసీ ద్వారా సమకూర్చనున్నారు. నిర్వహణ వ్యయంతో కలిపి జోన్–1ఏకు రూ.3232.01 కోట్లు, జోన్–1బీకి రూ.4113.11 కోట్లు కేటాయించారు.

హైదరాబాద్‌లో విదేశీ ఓటర్లు

హైదరాబాద్ సిటీ, నవంబరు 3 : హైదరాబాద్ జిల్లాలో కొందరు విదేశీయులు ఓటు హక్కు కలిగి ఉన్నట్లు ఓటరు జాబితా సమగ్ర సవరణ (సర్)లో ప్రాథమికంగా గుర్తించామని జీహెచ్‌ఎంసీ తెలిపింది. సనత్‌నగర్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో 12 మంది నేపాలీలు, రంగారెడ్డి జిల్లాలోని మరో అసెంబ్లీ స్థానం పరిధిలో పదుల సంఖ్యలో రోహింగ్యాలు అక్రమంగా ఓటుహక్కు పొందినట్లు తెలుస్తోంది. సర్ ప్రక్రియ చేపట్టిన బూత్ లెవల్ ఆఫీసర్ (బీఎల్ఓ)లు జారీ చేసిన నోటీసులకు ఆధారాలుగా ఎటువంటి ధ్రువీకరణ పత్రాలు సమర్పించక పోవడంతో వారు తమ పేరు ఓటరుగా అక్రమంగా నమోదు చేసుకున్నారని జీహెచ్‌ఎంసీ అధికారులు సూత్రప్రాయంగా అంచనాకొచ్చారు. వీసా అవసరం లేకున్నా.. సక్రమంగానే హైదరాబాద్‌కొచ్చిన నేపాలీలకు భారత పౌరసత్వం లేదని తేల్చేశారు. వారితోపాటు రోహింగ్యాల ఓట్ల రద్దుకు అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు. హైదరాబాద్‌లో ఎనామలిస్, నో మ్యాపింగ్ జాబితాలోని 12.54 లక్షల మందికి నోటీసులు జారీ చేస్తే.. వారిలో 94శాతానికి పైగా ఓటర్లు తమకందుబాటులో ఉన్న ఆధారాలు సమర్పించారని అధికార వర్గాల కథనం. దాదాపు 6,000 మందికి నోటీసులు జారీ చేసి 45 రోజులు దాటినా.. వారు ఎటువంటి ఆధారాలూ సమర్పించలేదు. విచారణ గడువు ముగిసిన నేపథ్యంలో నోటీసులకు స్పందించని వారిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించనున్నారు. ఇదిలా ఉంటే, క్షేత్రస్థాయి పరిశీలనకు వచ్చే బీఎల్ఓలు, సూపర్‌వైజర్లను అనుమతించాలని కొన్ని గేటెడ్ కమ్యూనిటీలు, యూనివర్సిటీలు, విద్యాసంస్థలు, నివాస సంక్షేమ సంఘాల (ఆర్‌డబ్లూఏ)కు హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ విజ్ఞప్తి చేశారు. అందుకు సహకరించాలని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. హైదరాబాద్–రంగారెడ్డి– మహబూబ్‌నగర్ పట్టభద్రుల నియోజకవర్గం ఓటరు నమోదు నేపథ్యంలో మంగళవారం తన కార్యాలయంలో ఆయన వారితో సమావేశమయ్యారు. అర్హుడైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా పేరు నమోదు చేసుకునేలా సహకరించాలన్నారు.

న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్.. భారత బ్యాటింగ్ ఆర్డర్‌పై గిల్ కీలక ప్రకటన

టాప్-4లో గిల్, రోహిత్, కోహ్లీ, శ్రేయస్

తొలి నాలుగు స్థానాల్లో కుడిచేతి వాటం బ్యాటర్లే

ఐదు, ఆరు స్థానాల్లో అక్షర్, రాహుల్‌కు అవకాశం

మ్యాచ్ పరిస్థితిని బట్టి బ్యాటింగ్ ఆర్డర్‌లో మార్పులు

మెడ నొప్పి సమస్య లేదని గిల్ స్పష్టీకరణ



న్యూజిలాండ్‌తో జరిగే ఐదు వన్డేల సిరీస్‌కు భారత బ్యాటింగ్ కూర్పుపై కెప్టెన్ శుభ్‌మన్ గిల్ స్పష్టత ఇచ్చాడు. తొలి నాలుగు స్థానాల్లో కుడిచేతి వాటం బ్యాటర్లే ఉంటారని వెల్లడించాడు. తాను, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్ టాప్-4లో బ్యాటింగ్‌కు దిగుతామని తెలిపాడు. బుధవారం ఆక్లాండ్‌లో తొలి వన్డేతో ఈ సిరీస్ ప్రారంభం కానుంది. ఐదు, ఆరో స్థానాల్లో మాత్రం పరిస్థితులకు అనుగుణంగా బ్యాటర్లను మార్చే ఆలోచనలో ఉన్నట్లు గిల్ చెప్పాడు. ఎడమచేతి వాటం బ్యాటర్ అవసరమైతే అక్షర్ పటేల్‌ను ముందుగా పంపిస్తామని, మ్యాచ్ పరిస్థితిని బట్టి కేఎల్ రాహుల్‌ను కూడా ఆ స్థానాల్లో ఆడిస్తామని వివరించాడు. బ్యాటింగ్ ఆర్డర్‌లో కొంత వెసులుబాటు ఉంటుందని ప్రీ-మ్యాచ్ మీడియా సమావేశంలో పేర్కొన్నాడు. తన మెడ గాయం గురించి వస్తున్న ఆందోళనలను గిల్ తోసిపుచ్చాడు. ప్రస్తుతం ఎలాంటి ఇబ్బందీ లేదని చెప్పాడు. దాదాపు గంటన్నర పాటు బ్యాటింగ్ ప్రాక్టీస్ చేశానని, ఫీల్డింగ్ కూడా ఎలాంటి సమస్య లేకుండా పూర్తి చేశానని వివరించాడు. గతేడాది నవంబర్‌లో దక్షిణాఫ్రికాతో కోల్‌కతాలో జరిగిన టెస్టు రెండో రోజు మెడ గాయంతో ఇబ్బందిపడిన గిల్‌ను ఆసుపత్రికి తరలించారు. పరీక్షల అనంతరం వైద్యుల పర్యవేక్షణలో ఉంచి మరుసటి రోజు డిశ్చార్జి చేశారు. హార్దిక్ పాండ్యా తిరిగి జట్టులోకి వస్తే ఏడు, ఎనిమిదో స్థానాల సమస్య కూడా పరిష్కారమవుతుందని గిల్ అభిప్రాయపడ్డాడు. హార్దిక్ అద్భుతమైన ఆల్‌రౌండర్ అని, కొత్త బంతితోనూ పాత బంతితోనూ బౌలింగ్ చేయగల సామర్థ్యం అతడికి ఉందని ప్రశంసించాడు. గాయాల కారణంగా ఐపీఎల్ తర్వాత అతడు ఆడలేదని చెప్పాడు. తిరిగి భారత జట్టులోకి రావడానికి ముందు దేశవాళీ క్రికెట్ ఆడాల్సి ఉంటుందని వెల్లడించాడు. త్వరలోనే అతడు జట్టులోకి వస్తాడని ఆశిస్తున్నట్లు తెలిపాడు. ఈ సిరీస్‌లో తొలి మూడు వన్డేలకు గిల్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఆ తర్వాత ఈ నెలలో జరగనున్న రెండు టెస్టుల సిరీస్ సన్నాహాల కోసం జట్టు నుంచి విడుదల కానున్నాడు.

కోహ్లీ, రోహిత్‌ల విషయంలో మా ప్లాన్స్ ఇవే.. న్యూజిలాండ్ కెప్టెన్ శాంట్నర్

భారత స్టార్ బ్యాటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలను కట్టడి చేయడంపై న్యూజిలాండ్ ప్రత్యేక దృష్టి పెట్టింది. ఐదు వన్డేల సిరీస్‌లో ప్రతి మ్యాచ్‌లోనూ వీలైనంత త్వరగా ఆ ఇద్దరినీ ఔట్ చేయాలని భావిస్తున్నట్లు న్యూజిలాండ్ కెప్టెన్ మిచెల్ శాంట్నర్ వెల్లడించాడు. బుధవారం ఈడెన్ పార్క్‌లో తొలి వన్డేతో సిరీస్ ప్రారంభం కానుంది.

కోహ్లీ, రోహిత్ న్యూజిలాండ్‌లో అడుగుపెట్టినప్పటి నుంచి వారి ఆటపై అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. ఇద్దరూ కలిసి ప్రాక్టీస్ చేస్తున్న దృశ్యాలు కూడా సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. ప్రస్తుతం మంచి ఫామ్‌లో ఉన్న ఈ ఇద్దరు బ్యాటర్లను ఆరంభంలోనే అడ్డుకోవాలని శాంట్నర్ భావిస్తున్నాడు. భారత టాప్ ఆర్డర్ బలమేంటో తమకు చాలాకాలంగా తెలుసని చెప్పాడు. రోహిత్, కోహ్లీ ఆరంభంలో వేగంగా పరుగులు సాధించి జట్టుకు మంచి పునాది వేస్తారని, ఆ తర్వాత మధ్య, చివరి ఓవర్లలో భారీ స్కోరుకు అవకాశం కల్పిస్తారని వివరించాడు. పిచ్ నుంచి సీమర్లకు కొంత సహకారం లభిస్తే కోహ్లీ, రోహిత్‌లను నిలువరించడం సులభమవుతుందని శాంట్నర్ అభిప్రాయపడ్డాడు. పిచ్‌పై బంతి కదలిక ఉంటే పేసర్లు ప్రభావం చూపగలరని చెప్పాడు. అదే బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉండి బంతి పెద్దగా కదలకపోతే భారత టాప్ ఆర్డర్‌ను ఎలా అడ్డుకోవాలన్నది సవాలుగా మారుతుందని పేర్కొన్నాడు. వన్డేల్లో 250-260 పరుగుల స్కోరు ఇకపై లక్ష్యంగా సరిపోని పరిస్థితులు కనిపిస్తున్నాయని వ్యాఖ్యానించాడు. రోహిత్, కోహ్లీ ఇద్దరూ కెరీర్ చివరి దశకు చేరువవుతున్నా అద్భుతంగా ఆడుతున్నారని శాంట్నర్ ప్రశంసించాడు. వెస్టిండీస్‌తో జరిగిన సిరీస్‌లో వారి ఆటను చూశామని గుర్తుచేశాడు. ఐపీఎల్‌లో రోహిత్ ఆటను కూడా చాలాకాలంగా గమనిస్తున్నానని చెప్పాడు. ఈ ఇద్దరు ఆడుతుండటంతో న్యూజిలాండ్‌లో జరిగే మ్యాచ్‌లకు అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివస్తారని ఆశాభావం వ్యక్తం చేశాడు. భారత బ్యాటింగ్ కూర్పు, న్యూజిలాండ్ పిచ్‌లపై బౌలింగ్ వ్యూహాల గురించి తమ బౌలింగ్ బృందం ఇప్పటికే చర్చించిందని వెల్లడించాడు. 2027 వన్డే ప్రపంచకప్ సన్నాహాల్లో భాగంగా ఈ సిరీస్ ఇరు జట్లకూ కీలకంగా మారనుంది. అందుకే కోహ్లీ, రోహిత్‌లను ఆరంభంలోనే కట్టడి చేయాలని న్యూజిలాండ్ పట్టుదలగా ఉంది.

సొంత ఖర్చుతోనే సింధు, లక్ష్యసేన్ విజయాలు.. భారత షట్లర్లకు నిధుల కష్టాలు!



భారత బ్యాడ్మింటన్ స్టార్లు పీవీ సింధు, లక్ష్యసేన్ యూరప్ పర్యటనలో టైటిళ్లు గెలిచి సత్తా చాటారు. అయితే ఆ టోర్నీలకు వెళ్లేందుకు అవసరమైన ఖర్చుల విషయంలో వాళ్లు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఫిన్లాండ్, డెన్మార్క్, ఫ్రాన్స్, జర్మనీల్లో జరిగిన నాలుగు టోర్నీలకు భారత క్రీడా ప్రాధికార సంస్థ (సాయ్) నిధులు విడుదల చేయలేదని సమాచారం. 'ఇండియన్ ఎక్స్ ప్రెస్'ను ఉటంకిస్తూ 'ఇండియా టుడే' కథనం ప్రకారం.. ప్రయాణం, భోజనం, వసతి ఖర్చులను ఆటగాళ్లే భరించాల్సి వచ్చింది. నిధులు అందకపోవడంపై ఆశ్చర్యం వ్యక్తం చేసిన సింధు.. కొంత ఖర్చును తానే భరించానని, ఒలింపిక్ గోల్డ్ క్వెస్ట్ సంస్థ కూడా సాయం చేసిందని తెలిపింది. నిధుల కొరత ప్రభావం ఆటగాళ్ల సహాయక సిబ్బందిపైనా పడింది. కోచ్‌ల ఖర్చులు భరించలేక కొందరు వారిని వెంట తీసుకెళ్లలేకపోయారు. ఫ్రెంచ్ ఓపెన్‌లో అష్మితా చాలిహా, డెన్మార్క్ ఓపెన్‌లో తన్వీ శర్మ కోచ్ సహాయం లేకుండానే పోటీపడ్డారు. నిధులు నిలిచిపోవడానికి కారణంపై భిన్న కథనాలు వెలువడ్డాయి. ఆసియా క్రీడల్లో భారత బ్యాడ్మింటన్ జట్టు ప్రదర్శన దీనికి కారణమై ఉండొచ్చని కొందరు అనుమానించినా.. ఆ వాదనను సాయ్ అధికారి ఖండించారు. టోర్నీలకు 30 రోజుల ముందుగా సమర్పించాల్సిన ప్రతిపాదనను బ్యాడ్మింటన్ సంఘం (బీఏఐ) గడువులోగా ఇవ్వకపోవడంతో నిధులు విడుదల కాలేదని వివరించారు. నిధుల ఇబ్బందుల నేపథ్యంలోనూ భారత ఆటగాళ్లు మంచి ఫలితాలు సాధించారు. జర్మనీలో జరిగిన హైలో ఓపెన్‌లో లక్ష్యసేన్ పురుషుల సింగిల్స్ టైటిల్ గెలవగా, సింధు మహిళల సింగిల్స్ విజేతగా నిలిచింది. ఈ ఏడాది ఆమెకు ఇది రెండో టైటిల్. మరోవైపు, రాబోయే టోర్నీలకు నిధుల సాయం పునరుద్ధరిస్తామని సాయ్ తెలిపినట్లు 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' పేర్కొంది. అయితే యూరప్ పర్యటనలో ఆటగాళ్లు స్వయంగా పెట్టుకున్న ఖర్చులను తిరిగి చెల్లించబోమని స్పష్టం చేసినట్లు తెలిపింది.

పంజాబ్‌కు హార్దిక్.. ముంబైకి అర్ష్‌దీప్!



ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) రిటెన్షన్ గడువు సమీపిస్తున్న వేళ, క్రికెట్ వర్గాల్లో సంచలనం సృష్టించే పరిణామం ఒకటి చోటుచేసుకుంది. స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యాను పంజాబ్ కింగ్స్‌కు బదిలీ చేసేందుకు ముంబై ఇండియన్స్ (ఎంఐ) అంగీకరించినట్లు తెలుస్తోంది. ఈ మెగా ట్రేడ్‌లో భాగంగా పంజాబ్ నుంచి యువ పేసర్ అర్ష్‌దీప్ సింగ్, వికెట్ కీపర్ బ్యాటర్ విష్ణు వినోద్ ముంబై ఇండియన్స్ జట్టులోకి రానున్నారు. ప్రముఖ క్రీడా మ్యాగజైన్ 'స్పోర్ట్‌స్టార్' తన కథనంలో ఈ విషయాన్ని వెల్లడించింది. ముంబై ఇండియన్స్, పంజాబ్ కింగ్స్ (పీబీకేఎస్) ఉన్నత యాజమాన్యాల మధ్య చర్చలు దాదాపు కొలిక్కి వచ్చినట్లు పేర్కొంది. అయితే, ఈ భారీ డీల్‌పై ఇరు ఫ్రాంచైజీలు ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు. "రికీ పాంటింగ్ కోచ్‌గా ఉన్న ఫ్రాంచైజీ (పంజాబ్) ముంబై ఇండియన్స్‌తో చర్చలలో పురోగతి సాధించింది. హార్దిక్ పాండ్యాకు బదులుగా పేసర్ అర్ష్‌దీప్ సింగ్, వికెట్ కీపర్ విష్ణు వినోద్‌లను పంపే అవకాశం ఉంది" అని ఆ కథనం పేర్కొంది. ఐపీఎల్ 2026 సీజన్ ముగిసినప్పటి నుంచి హార్దిక్ పాండ్యాను ముంబై యాజమాన్యం వదులుకోవాలని చూస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ క్రమంలో కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్), రాజస్థాన్ రాయల్స్ (ఆర్ఆర్), చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) వంటి జట్లతో ముంబై చర్చలు జరిపింది. హార్దిక్‌కు బదులుగా హర్షిత్ రాణా, అంగ్‌క్రిష్ రఘువంశీలను కేకేఆర్ నుంచి ముంబై కోరగా, అందుకు ఆ జట్టు నిరాకరించింది. అలాగే, యశస్వి జైస్వాల్, రవి బిష్ణోయ్‌ల కోసం రాజస్థాన్‌తో, ఆయుష్ మాత్రే కోసం చెన్నైతో జరిపిన చర్చలు కూడా విఫలమయ్యాయి. అయితే, ఎవరూ ఊహించని విధంగా పంజాబ్‌తో డీల్ ఖరారైనట్లు తెలుస్తోంది. ఐపీఎల్ 2026 తర్వాత గాయంతో మైదానానికి దూరంగా ఉన్న హార్దిక్, నేరుగా ఐపీఎల్ 2027 సీజన్‌లోనే ఆడతాడని అంచనా. ఈ అనూహ్య ట్రేడ్ కారణంగా ఐపీఎల్ మార్కెట్‌లో మరిన్ని మార్పులు జరిగే అవకాశం ఉంది. ఈ డీల్ తర్వాత పంజాబ్ జట్టు, మార్కస్ స్టోయినిస్‌ను లక్నో సూపర్ జెయింట్స్‌కు ట్రేడ్ చేసి, వారి నుంచి ఎడమచేతి వాటం పేసర్ మొహ్సిన్ ఖాన్‌ను తీసుకునేందుకు ప్రయత్నించవచ్చని కూడా ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

కివీస్ గడ్డపై సచిన్ రికార్డుపై కన్నేసిన కోహ్లీ



టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ మరో అరుదైన రికార్డుకు చేరువలో ఉన్నాడు. మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ పేరిట ఉన్న ఒక రికార్డును అధిగమించేందుకు సిద్ధమవుతున్నాడు. న్యూజిలాండ్ గడ్డపై వన్డేల్లో అత్యధిక పరుగులు చేసిన భారత బ్యాటర్‌గా నిలిచేందుకు కోహ్లీకి కేవలం 139 పరుగులు మాత్రమే అవసరం. కివీస్‌తో జరగబోయే ఐదు వన్డేల సిరీస్‌లో కోహ్లీ ఈ మైలురాయిని అందుకునే అవకాశం ఉంది. ప్రస్తుతం ఈ జాబితాలో సచిన్ టెండూల్కర్ అగ్రస్థానంలో ఉన్నాడు. మాస్టర్ బ్లాస్టర్ న్యూజిలాండ్‌లో 18 వన్డేలు ఆడి 652 పరుగులు చేశారు. మరోవైపు విరాట్ కోహ్లీ ఇప్పటివరకు 11 మ్యాచుల్లో 514 పరుగులు సాధించాడు. ఈ సిరీస్‌లో మరో 139 పరుగులు చేస్తే సచిన్‌ను అధిగమించి కివీస్ గడ్డపై అత్యధిక వన్డే పరుగులు చేసిన భారత బ్యాటర్‌గా కోహ్లీ నిలుస్తాడు. ఈ జాబితాలో సచిన్ తర్వాత 598 పరుగులతో వీరేంద్ర సెహ్వాగ్ రెండో స్థానంలో ఉండగా.. కోహ్లీ మూడో స్థానంలో ఉన్నాడు. వారి తర్వాత ఎంఎస్ ధోని, రాహుల్ ద్రవిడ్ ఉన్నారు. న్యూజిలాండ్‌లో కోహ్లీకి మంచి రికార్డు ఉంది. అక్కడ ఒక సెంచరీ, నాలుగు హాఫ్ సెంచరీలు నమోదు చేశాడు. కివీస్‌పై కోహ్లీ అత్యధిక స్కోరు 123 పరుగులు. సిరీస్‌లో భాగంగా తొలి వన్డే రేపు ఆక్లాండ్‌లోని ఈడెన్ పార్క్‌లో జరగనుంది.

టీమిండియాకు గుడ్ న్యూస్

ఫిట్‌నెస్ నిరూపించుకుని న్యూజిలాండ్ బయల్దేరిన ప్రసిద్ధ్ కృష్ణ

భారత క్రికెట్ జట్టుకు శుభవార్త. కొంతకాలంగా తొడ కండరాల గాయంతో జట్టుకు దూరమైన ఫాస్ట్ బౌలర్ ప్రసిద్ధ్ కృష్ణ పూర్తిగా కోలుకున్నాడు. బెంగళూరులోని జాతీయ క్రికెట్ అకాడమీలో ఫిట్‌నెస్ నిరూపించుకున్న అతను.. న్యూజిలాండ్ పర్యటనకు బయల్దేరాడు. ప్రస్తుతం ఫాస్ట్ బౌలర్ల కొరతతో ఇబ్బంది పడుతున్న టీమిండియాకు అతని పునరాగమనం పెద్ద ఊరటనిచ్చే అంశం. ఐఏఎన్ఎస్ కథనం ప్రకారం.. నవంబర్ 1, 2 తేదీల్లో ప్రసిద్ధ్ కృష్ణకు మ్యాచ్ సిమ్యులేషన్ సెషన్లు నిర్వహించారు. అందులో అతని ఫిట్‌నెస్‌పై సంతృప్తి వ్యక్తం చేసిన బీసీసీఐ వైద్య బృందం, పర్యటనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో అతను వెంటనే న్యూజిలాండ్‌కు పయనమయ్యాడు. అక్కడ ఇండియా-ఎ జట్టుతో కలిసి, నవంబర్ 7 నుంచి న్యూజిలాండ్-ఎ జట్టుతో జరగనున్న మూడో రెడ్-బాల్ మ్యాచ్‌లో బరిలోకి దిగనున్నాడు. సెప్టెంబర్ 30న వెస్టిండీస్‌తో జరిగిన రెండో వన్డేలో ప్రసిద్ధ్ గాయపడిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం న్యూజిలాండ్ పర్యటనలో ఉన్న భారత జట్టు బౌలింగ్ సమస్యలతో సతమతమవుతోంది. సీనియర్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాకు వన్డే సిరీస్‌కు విశ్రాంతినిచ్చారు. మరోవైపు, హర్షిత్ రాణా గాయంతో సిరీస్ మొత్తానికీ దూరమయ్యాడు. మహమ్మద్ సిరాజ్ కూడా తొలి మూడు వన్డేల అనంతరం టెస్టులకు సిద్ధమయ్యేందుకు జట్టును వీడనున్నాడు. ఈ నేపథ్యంలో ప్రసిద్ధ్ రాక జట్టుకు ఎంతో కీలకంగా మారింది. టెస్ట్ సిరీస్‌కు ముందు ఇండియా-ఎ తరఫున ఆడటం ద్వారా న్యూజిలాండ్ పిచ్‌లు, అక్కడి పరిస్థితులకు అలవాటు పడేందుకు ప్రసిద్ధ్ కు ఇది చక్కటి అవకాశం. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) ఫైనల్ రేసులో నిలవాలంటే భారత్‌కు ఈ టెస్ట్ సిరీస్ ఎంతో ముఖ్యం. ప్రస్తుతం డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో భారత్ నాలుగో స్థానంలో ఉంది. టీమిండియా, న్యూజిలాండ్ జట్ల మధ్య రెండు టెస్టుల సిరీస్ నవంబరు 19 నుంచి జరగనుంది.



గోవా నైట్‌లో దివి అందాల సందడి.. స్టైల్‌కు ఫ్యాన్స్ ఫిదా!

టాలీవుడ్ గ్లామరస్ నటి, బిగ్‌బాస్ ఫేమ్ దివి వద్యా తన సోషల్ మీడియా ఫొటోషూట్‌లతో ఎప్పటికప్పుడు ఫ్యాన్స్‌ను మెస్మరైజ్ చేస్తూనే ఉంటారు. తాజాగా ఆమె గోవాలోని ఒక సాయంత్రం వేళ షేర్ చేసిన పిక్స్ ప్రస్తుతం ఇంటర్నెట్‌ను ఊపేస్తున్నాయి. ప్రశాంతమైన వాతావరణం, వెలుగుతున్న ల్యాంతర్ల మధ్య బ్రైట్ ఆరెంజ్ డ్రెస్‌లో దివి ఇచ్చిన ఫోజులు ఫ్యాషన్ ప్రియులను అమితంగా ఆకట్టుకుంటున్నాయి. ఆ సినిమాటిక్ ఫొటోషూట్ విశేషాలు ఇప్పుడు చూద్దాం.. గోవా నైట్ లైఫ్‌ను ఎంజాయ్ చేస్తూ దివి షేర్ చేసిన ఈ పిక్స్‌లో ఆమె బ్రైట్ ఆరెంజ్ రంగు హాల్టర్ నెక్ డ్రెస్‌లో ఎంతో అందంగా మెరిసిపోయారు. డీప్ నెక్ లైన్, నాజూకైన ఫ్లీట్స్‌తో ఉన్న ఈ అవుట్‌ఫిట్‌కు సింపుల్ నెక్లేస్ జత చేసి లూజ్ హెయిర్‌తో దర్శనమిచ్చారు. ఇక పామ్ ట్రీస్, కాంతివంతమైన ల్యాంతర్ల బ్యాక్‌డ్రాప్‌లో హ్యాలోవీన్ వైబ్స్ ఇస్తూ ఆమె ఇచ్చిన స్టేట్‌మెంట్ పిక్స్ కుర్రకారును ఫిదా చేస్తున్నాయి. కేవలం వెస్టర్న్ డ్రెస్‌లలోనే కాకుండా, సంప్రదాయ చీరకట్టులోనూ దివి ఆకట్టుకుంటారని నిరూపించారు. పింక్, లేత గోధుమ రంగుల పూల ఎంబ్రాయిడరీ ఉన్న చీరలో ఆమె నిండైన భారతీయ నారీమణిలా కనిపించారు. చెవులకు అందమైన జుంకాలు, చేతులకు బ్రాస్‌లెట్లు, కళ్లకు బ్లాక్ ఐలైనర్ మరియు సున్నితమైన మేకప్‌తో ఎక్కువ హంగులు లేకుండానే తన మార్క్ స్టైలింగ్‌తో మెప్పించారు. ఇక కెమెరా వైపు కాకుండా పక్కకు చూస్తూ ఆమె ఇచ్చిన స్టైల్ ఈ ఫొటోలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.




ఇన్నాళ్లకు సెట్‌లో అడుగుపెట్టిన నివేదా థామస్!

చైల్డ్ ఆర్టిస్ట్ గా కెరియర్ మొదలుపెట్టి, సీరియల్స్ ద్వారా తన అద్భుతమైన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్న నివేదా థామస్.. ఆ తర్వాత క్యారెక్టర్ ఆర్టిస్ట్ పాత్రలతో ప్రేక్షకులను మెప్పించింది. మలయాళం లోనే సినిమాలు చేస్తూ ఆకట్టుకున్న నివేదా థామస్.. తొలిసారి 2016లో జెంటిల్మెన్ అనే సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకులను పలకరించింది. ఆ తర్వాత వచ్చిన నిన్ను కోరి సినిమాతో మంచి విజయాన్ని అందుకున్న ఈమె.. జై లవకుశ , జూనియర్ లవర్ ఆఫ్ ఇడియట్, బ్రోచేవారెవరు, 118 వంటి చిత్రాలలో నటించి ప్రేక్షకులను మెప్పించింది. ప్రముఖ హీరోయిన్ రెజీనా కసాండ్రా తో కలసి శాకిని డాకిని అనే చిత్రంలో నటించి దాదాపు రెండేళ్ల పాటు ఇండస్ట్రీకి దూరమైన ఈమె.. మళ్లీ 35 చిన్న కథ కాదు అనే సినిమాతో ప్రేక్షకులను ఆకట్టుకున్న విషయం తెలిసిందే. ఇందులో తన అద్భుతమైన నటనతో గద్దర్ అవార్డ్ కూడా సొంతం చేసుకుంది. ఈ చిత్రం తర్వాత దాదాపు 3 ఏళ్లపాటు తెలుగు ఇండస్ట్రీకి దూరమైన ఈ ముద్దుగుమ్మ.. ఇన్నాళ్లకు మరో కొత్త ప్రాజెక్టు ప్రకటించింది. నివేదా థామస్ ప్రధాన పాత్రలో విశ్వక్ ఖండేరావు దర్శకత్వంలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న చిత్రం శ్రీమతి. ఒక చక్కని ఫ్యామిలీ డ్రామాగా రాబోతున్న ఈ చిత్రాన్ని ప్రైమ్ షో ఎంటర్టైన్మెంట్స్ నిర్మిస్తోంది. ట్రెడిషనల్గా, హోమ్లీ లుక్ లో మరోసారి ఆకట్టుకోవడానికి సిద్ధమైంది నివేదా థామస్. దాదాపు మూడు ఏళ్ల తర్వాత మళ్లీ సెట్ లోకి అడుగుపెట్టడంతో అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు తాజాగా ఆమె తన అధికారిక ఇన్స్టాగ్రామ్ ఖాతా ద్వారా ఒక పోస్టు షేర్ చేశారు. నవంబర్ రెండవ తేదీన తన పుట్టినరోజు కావడంతో ఈసారి ఈ పుట్టినరోజును కుటుంబ సభ్యులకు, స్నేహితులకు దూరంగా జరుపుకున్నట్లు పంచుకుంది. ఇకపోతే శ్రీమతి షూటింగ్ సెట్లో ఉన్న విషయాన్ని అభిమానులతో పంచుకుంటూ ఒక పోస్ట్ షేర్ చేసింది నివేదా థామస్. అందులో..” ఈ ఏడాది పుట్టినరోజును కుటుంబ సభ్యులకు, స్నేహితులకు దూరంగా గడిపినప్పటికీ.. ఒక సినిమా సెట్ లో నా సొంత ఇంట్లో ఉన్న అనుభూతిని పొందాను. ఎదురు చూడాల్సిన సన్నివేశాలు, స్క్రిప్ట్ చర్చల్లో మునిగిపోయి.. సాయంత్రం 5:30 గంటలకు వర్షం కురుస్తున్న సూర్యాస్తమయాన్ని చూస్తూ.. బీన్ బ్యాగుపై ఒక కొండ అంచున కూర్చొని చేతిలో వేడి వేడి ఛాయ్ తో కరకరలాడుతూ మరీ నూనెగాలేని మొలగ బజ్జీలు తినడం చాలా కొత్త అనుభూతిని ఇచ్చింది. ముఖ్యంగా ఈ అనుభూతిని నేను వర్ణించలేను.

ఆ ఒక్కటి సరిదిద్దుకుంటే ఇక సాయి పల్లవికి లోటు లేనట్టే..!

సాయి పల్లవి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. నటనతో.. కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్న ఈ హీరోయిన్‌కు గ్లామర్‌తో సంబంధం లేకుండానే మంచి గుర్తింపు వచ్చింది. కథలు ఎంచుకునే తీరులో కూడా ఆమె చాలా జాగ్రత్తగా ఉంటారని పేరు ఉంది. అందుకే సాయి పల్లవి సినిమాల విషయంలో ఎప్పుడూ పెద్దగా విమర్శలు ఎదుర్కొన్న సందర్భాలు లేవు. ఇక గ్లామర్ పరంగా అయితే అసలు మధ్యలో మీరదు. కానీ ఆమెకు అప్పుడప్పుడు నెగిటివ్ టాక్ వస్తుందంటే అది సినిమాల వల్ల కాదు.. ఇంటర్వ్యూలలో ఆమె మాట్లాడే కొన్ని మాటల వల్లే. తన మనసులో ఉన్న విషయాలను స్ట్రెట్ గా చెప్పే ప్రయత్నంలో కొన్ని సందర్భాల్లో వివాదాల్లో చిక్కుకుంటున్నారు. ఇప్పుడు ఈ విషయాన్ని సాయి పల్లవి కూడా గుర్తించినట్లు కనిపిస్తోంది. గతంలో విరాటపర్వం సినిమా ప్రమోషన్ల సమయంలో కశ్మీరీ పండిట్ల అంశంపై ఆమె చేసిన వ్యాఖ్యలు పెద్ద చర్చకు దారితీశాయి. ఆ తర్వాత భారత సైన్యంపై ఆమె గతంలో చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన వీడియోలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. తాజాగా రామాయణ ప్రమోషన్ల సమయంలో రావణుడి గురించి ఆమె చేసిన వ్యాఖ్యలు మరోసారి వివాదానికి కారణమయ్యాయి. సాయి పల్లవి చెప్పాలనుకున్న విషయం ఒకటైతే, కొందరు దాన్ని మరోలా అర్థం చేసుకున్నారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తనలో మెరుగుపరుచుకోవాల్సిన నైపుణ్యం ఏమిటి అని ఒక యాంకర్ అడగక వెంటనే సాయి పల్లవి చెబుతూ తన భావాలను స్పష్టంగా వ్యక్తపరచడంలో ఇబ్బంది ఉందని ఆమె చెప్పుకొచ్చారు. తన మాటలు కొన్నిసార్లు వేరే అర్థాలు తీసుకుంటున్నాయని గుర్తించినట్లు తెలిపారు. ఇకపై తన కమ్యూనికేషన్ స్కిల్స్‌ను మెరుగుపరుచుకుని, మాట్లాడే విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు.





పదేళ్ల వయసులోనే గొప్పగా ఊహించుకున్నా.. కానీ!

ప్రముఖ మలయాళీ బ్యూటీ అనుపమ పరమేశ్వరన్ గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. అందం, అభినయంతో.. అద్భుతమైన నటనతో ఆడియన్స్ ను ఆకట్టుకుంటూ విపరీతమైన ప్రజాధారణ సొంతం చేసుకుంది . మలయాళం ప్రేమమ్ సినిమాతో ఇటు తెలుగు ప్రేక్షకులను కూడా పలకరించిన ఈమె.. తొలిసారి త్రివిక్రమ్ దర్శకత్వంలో సమంత, నితిన్ కాంబినేషన్లో వచ్చిన 'అ ఆ' చిత్రంలో సెకండ్ హీరోయిన్ గా నటించి, తన అద్భుతమైన నటనతో ఆడియన్స్ లో అటెన్షన్ క్రియేట్ చేసింది. ఆ తర్వాత శర్వానంద్ హీరోగా నటించిన 'శతమానం భవతి' సినిమాతో మంచి విజయాన్ని సొంతం చేసుకుంది అనుపమ. ఆ తర్వాత పలు చిత్రాలు చేసినా ఈమెకు పెద్దగా సక్సెస్ రాకపోవడంతో కొంతకాలం ఇండస్ట్రీకి బ్రేక్ ఇచ్చి.. మళ్లీ రీ ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే రీ ఎంట్రీలో భాగంగా గ్లామర్ తో ఆకట్టుకోవడమే కాకుండా బోల్డ్ పాత్రలు కూడా చేసి మెప్పించింది అనుపమ. అలాంటి ఈమె ఇటీవల కిష్కింధపురి, పరదా, బైసన్ వంటి చిత్రాలలో నటించింది. సాధారణంగా ఇన్ని రోజులు రూమర్స్ కి దూరంగా ఉన్న అనుపమ పరమేశ్వరన్.. బైసన్ సినిమా సమయంలోనే ఆ చిత్ర హీరో, ప్రముఖ హీరో కొడుకు, యంగ్ హీరోతో ప్రేమలో పడినట్లు, ఆ తర్వాత ఏమైందో తెలియదు కానీ ఇద్దరి మధ్య బ్రేకప్ అయినట్లు సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున వార్తలు వినిపించిన విషయం తెలిసిందే. అయితే ఆ రూమర్లపై అనుపమ పరమేశ్వరన్ స్పందించలేదు. కానీ తన సినిమా ప్రమోషన్స్ లో భాగంగా రెండేళ్ల పాటు తాను టాక్సిక్ రిలేషన్ లో ఉన్నాను అని చెప్పి అందరిని ఆశ్చర్యపరిచింది. ప్రేమ అంటే ఒకరి స్వతంత్రాన్ని లాగేసుకోవడం కాదు అని చెప్పిన అనుపమ.. రెండేళ్లపాటు తాను నరకం చూసానని చెప్పుకొచ్చింది.

Printed, Published and Owned by : GUNDAGONI LINGAIAH and Printed at MANASA PRINTERS, H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001 . and Published at Manasa Publication H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001. Editor: GUNDAGONI LINGAIAH RNI.No. TELTEL/2013/58044. Cell : 9848457689. gundagoni@gmail.com CEO: KANDHULA VENKATARAMANA